


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

సోమవారం 14, జూలై, 2025




# విజృంభిస్తున్న విష జ్వరాలు



అశ్వారావుపేట రూరల్, సూర్య (మేజర్ న్యూస్) మండలంలో విష జ్వరాలు విజృంభిస్తున్నాయి. మలేరియా, టైఫాయిడ్ , వైరల్ జ్వరాలతో రోజురోజుకూ జిల్లా ప్రజలు హడలెత్తిపోతున్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులు వివిధ కార్యక్రమాలు చేపడుతున్నామని చెబుతున్నప్పటికీ ప్రజలు శ్రద్ధ చూపకపోవడం వల్లనో లేదా క్షేత్రస్థాయి అధికారుల అలసత్వం వల్లనో దోమకాటు, వైరల్ ఫీవర్, విష జ్వరాలతో మండల ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. వర్షాలు పడుతున్నాయన్న సంబరం కంటే జ్వరాలు సోకుతున్నాయనే ఆందోళనే ప్రజల్లో ఎక్కువగా కనబడుతోంది. జలుబు, దగ్గు, తీవ్ర జ్వరాలతో ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల వద్ద జనం క్యూకడుతున్నారు.

వివరాలు 2 లో..

- భయపెడుతున్న మలేరియా, టైఫాయిడ్ , వైరల్ ఫీవర్‌లు
- చిన్న పిల్లల నుంచి పెద్ద వారి వరకు మంచాన పడుతున్న వైనం
- రోజురోజుకూ పెరుగుతున్న వైరల్ ఫీవర్, దోమకాటు బాధితులు
- ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులకు పరుగులు పెడుతున్న జనం
- దోమల నివారణకు మండల యంత్రాంగం ప్రత్యేక కార్యాచరణ చేపట్టేనా?

# సిఎం దృష్టికి
# ఖమ్మం ఇళ్లస్థలాల సమస్య




- వాస్తవాలను ప్రజలకందించాలి
- విలువలు పాటిస్తూ వృత్తి గౌరవాన్ని పెంచుకోవాలి
- రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- ఘనంగా టియూడబ్ల్యూజె(ఐజెయు) నగర కమిటీ మహాసభ

వివరాలు 5 లో..




# పరిసరాల పరిశుభ్రత... అందరి బాధ్యత



చర్ల, సూర్య (మేజర్ న్యూస్)- దోమలను లార్వాదశలోనే నివారించాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే దోమలు దరి చేరవని ఆరోగ్య శాఖ డైరెక్టర్ డాక్టర్ బి రవీంద్ర నాయక్ అన్నారు. ఆదివారం ఆయన జిల్లా వైద్యాధికారిణి డాక్టర్ జయలక్ష్మి తో కలిసి చర్ల మండలంలోని వైద్యశాలలను సందర్శించారు. ముందుగా మండలంలోని మారుమూల ప్రాంతమైన ఉంజుపల్లి గ్రామంలో ఉన్న ఆరోగ్య ఉప కేంద్రాన్ని సందర్శించి అక్కడి వసతులను పరిశీలించారు.గ్రామంలోని గిరిజనులకు అందుతున్న వైద్య సేవలను వారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కొయ్యూరులో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అక్కడి సౌకర్యాలను పరిశీలించారు.

2లో

- చర్ల మండలంలో పర్యటించిన హెల్త్ డైరెక్టర్
- ఏజెన్సీలో వైద్య సేవలు భేష్
- వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి
- లార్వా దశలోనే దోమలను అరికట్టాలి
- టీ హబ్ సేవల పట్ల సంతృప్తి
- ఆర్ఎంపీలు హద్దులు దాటొద్దు

# పెద్దమ్మతల్లిని అధికసంఖ్యలో దర్శించుకున్న భక్తులు



2లో

# పైడి వారి మనవడు దేవాన్షను ఆశీర్వదించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు..

### ఘనంగా జరిగిన బారసాల వేడుక..

### వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా, తాటి, సండ్ర...



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) –** మాజీ జెడ్పిటిసి, ఉమ్మడి ఖమ్మం జిల్లా సీనియర్ రాజకీయ నాయకులు పైడి వెంకటేశ్వరరావు మనవడు చిరంజీవి దేవాన్ష బారసాల వేడుక నామకరణ కార్యక్రమం గంగారం గ్రామంలోని వాసు గార్డెన్స్ లో ఆదివారం అతిరథ మహారధుల నడుమ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, జోళి, చేనేత శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని బారసాల వేడుక జరుపుకుంటున్న చిరంజీవి దేవాన్షను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పైడి వెంకటేశ్వరరావు కూతురు అల్లుడు కొత్తూరు విజయ్ పావనీ లతో ఆప్యాయంగా మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వేడుకకు విచ్చేయడంతో వేడుకలో పండుగ వాతావరణం కనిపించింది. ఈ క్రమంలోనే మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు,తాటి వెంకటేశ్వర్లు, సండ్ర వెంకట వీరయ్యలు చిరంజీవిని ఆశీర్వదించారు మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు ఆహ్వానం మేరకు ఉమ్మడి జిల్లా నలుమూలల నుండి పలు శాఖల ఉన్నత అధికారులు, పలువురు రాజకీయ సీనియర్ నాయకులు, పైడి వెంకటేశ్వరరావు ఆప్తులు, స్నేహితులు, అధిక సంఖ్యలో పాల్గొని ఆయన మనవడు చిరంజీవి దేవన్ష్ ను, కొత్తూరు విజయ్ పావని దంపతులను ప్రతి ఒక్కరూ మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. ఈ దిశలోనే సీనియర్ నాయకులు పైడి వెంకటేశ్వరరావు తనయుడు యువ నాయకుడు పైడి సాయికుమార్ బారసాల వేడుకకు విచ్చేసిన ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ స్వాగతం పలుకుతూ కార్యక్రమానికి విచ్చేసిన వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమానికి విచ్చేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.







# పెద్దమ్మతల్లిని అధికసంఖ్యలో దర్శించుకున్న భక్తులు



పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)– మండలపరిధిలోని కేశవాపురం, జగన్నాథపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) ఆదివారం సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధికసంఖ్యలో విచ్చేయడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుండే పరిసర గ్రామాల నుండే కాక జిల్లా నలుమూలల నుండేకాక ఇతర జిల్లాల నుండి భక్తులు అధికసంఖ్యలో విచ్చేసారు. తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించారు. అన్నప్రాశనలు, వాహనపూజలు, తలనీలాలు, అమ్మవారికి ఒడిబియ్యం, చీరలు, కనుములు, తదితర మొక్కులను చెల్లించుకొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదములను స్వీకరించారు. భక్తులకు అవసరమైన ప్రత్యేక దర్శనమునకు క్యూలైన్లు, ఉచిత పులిహోర ప్రసాద వితరణ, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి, పాలకమండలి ఛైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు చీకటి కార్తీక్, పెండ్లి రామిరెడ్డి, ధర్మరాజుల నాగేశ్వరరావు, చెవుగాని పాపారావు పర్యవేక్షించారు.

### దేవాలయ పున:నిర్మాణమునకు విరాళములు

శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) లో త్వరలో చేపట్టబోయే పునః నిర్మాణములకు చంద్రుగొండకు చెందిన అమ్మవారి భక్తులు నిమ్మటూరి కృష్ణ– పూర్ణ దంపతులు రూ. 8,601/– లను, విరాళముగా అందజేశారు. పూజల అనంతరం అర్చకులు ఆశీర్వచనంతో పాటు అమ్మవారి శేషవస్త్ర ప్రసాదమును అందజేశారు.

# విజృంభిస్తున్న విష జ్వరాలు

మొదటి పేజీ తరువాయి

గ్రామ పంచాయతీలకు నిధులు లేకపోవడంతో పరిశుభ్రత అవగాహన కార్యక్రమాలు లేకపోవడం, దోమల నిరోధణకు తగు చర్యలు చేపట్టకపోవడం ప్రధాన కారణమని చెప్పాలి. నీటి నిల్వలు, దోమల ఆవాస కేంద్రాలు లేకుండా చేస్తున్నామని అధికారులు చెబుతున్నా క్షేత్రస్థాయిలో మాత్రం కనపడడం లేదని ప్రజలు పెదవి విరుస్తున్నారు. పలు ప్రైవేట్ ఆసుపత్రుల్లో పెద్దమొత్తంలో మలేరియా, టైఫాయిడ్ , వైరల్ ఫీవర్ భారిన పడి చికిత్స పొందుతున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు తీవ్ర జ్వరం, దగ్గు, జలుబు, తలనొప్పితో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రులకు క్యూ కడుతున్నారు. మరికొందరు తీవ్ర జ్వరం, కప్పంతో ఊపిరి తీసుకోవడానికి ఇబ్బందులు పడడంతో ఆయా ఆసుపత్రులలో ఇన్‌పేషంట్‌లుగా చేరి చికిత్సలు పొందుతున్నారు.

### విజృంభిస్తున్న వైరల్, దోమకాటు వ్యాధులు

ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోకపోవడం, ఖాళీ స్థలాల యజమానులు తమ స్థలాల్లో పేరుకపోయిన చెత్తను, పిచ్చిమొక్కలు, నీటి నిల్వలపై దృష్టి సారించకపోవడంతో మండలంలో దోమకాటు ద్వారా వచ్చే వ్యాధులు ఎక్కువగా నమోదు అవుతున్నాయి. వర్షాలకు పలు చోట్ల రహదారులు కోతకు గురై గుంతలు ఏర్పడి నీరు నిల్వడంతో దోమలు వృద్ధి చెంది పగలు రాత్రి అనే తేడా లేకుండా కుడుతూ కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఈ జ్వరాలన్నింటిలోనూ ఎక్కువగా మలేరియా, టైఫాయిడ్ కేసులు ఉండడం అందులోనూ చిన్నారులే ఎక్కువగా ఈ వ్యాధి భారిన పడడంతో తల్లిదండ్రులల్లో భయానక పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఇక వైరల్ జ్వరాలు సైతం చిన్న, పెద్ద అని తేడా లేకుండా సోకుతుండడంతో ఇంట్లో ఉన్న సభ్యులు మంచాన పడి ఆసుపత్రులలో చేరి చికిత్సలు తీసుకొంటున్నారు.

### రోగులతో ఆసుపత్రులు కిటకిట

మండలంలో విష జ్వరాలతో బాధపడుతూ ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులకు ప్రజలు పరుగులు పెడుతుండడంతో ఆసుపత్రులు కిటకిటలాడుతున్నాయి. ఈ విషజ్వరాలు అత్యధికంగా వెనుకబడిన ప్రాంతాలు, మారుమూల గ్రామాలు, మురికి వాడల్లో సోకుతున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రాంతాల్లో ఎక్కువగా పేద మధ్య తరగతి ప్రజలే ఉండడంతో ఆర్థిక స్థోమత లేక వైద్యం కోసం స్థానికంగా ఉండే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో పాటు మండల కేంద్ర ఆసుపత్రులకు తరలుతున్నారు. ఇప్పటికే ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఇన్ పేషెంట్ల సంఖ్య రోజు రోజుకూ పెరుగుతోంది. అశ్వారావుపేట మండల కేంద్ర ఆసుపత్రిలో రోగుల తాకిడి పెరిగిపోతుండడంతో బెడ్లను సర్దుబాటు చేయలేక వైద్య సిబ్బంది ఇబ్బందులు పడుతున్నట్టు తెలుస్తుంది. ప్రైవేట్ ఆసుపత్రులలో సైతం రోగుల సంఖ్య భారీగా పెరుగుతుందని ఆయా ఆసుపత్రుల వైద్యులు పేర్కొంటున్నారు.

### దోమల నివారణపై కార్యాచరణ ప్రకటించేనా?

ప్రస్తుతం మండలంలో మలేరియా, టైఫాయిడ్ కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయి. అధికారిక లెక్కల ప్రకారం పదిలోపే కేసులు నమోదవుతున్నాయని చెబుతున్నప్పటికీ అనధికారికంగా అనేక ఆసుపత్రులలో 30కిపైగానే దోమకాటు బాధితులు చికిత్సలు పొందుతున్నారు. అశ్వారావుపేట మున్సిపాలిటీ, మండల పరిధిలోని 20 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. వీటిలో దోమల నివారణకు అంతంత మాత్రంగానే చర్యలు తీసుకుంటుండడంతో దోమల సంతతి పెరిగిపోయి దోమకాటు బాధితులు ఎక్కువవుతున్నారు. అశ్వారావుపేట మున్సిపాలిటీల్లో కూడా దోమల నివారణ మందులు కొట్టేందుకు ముందుకు రాకపోవడం ఆశ్చర్యంగా ఉంది. ఇక గ్రామాల్లో నైతే వారానికి ఒక్కసారి మాత్రమే మందుల పిచికారీ చేపడుతున్నారని దోమల నివారణకు మండల అధికార యంత్రాంగం ప్రత్యేక కార్యాచరణ ప్రకటించాలని అప్పుడే దోమకాటు బాధితుల సంఖ్య తగ్గుముఖం పట్టే అవకాశం ఉంటుందనే వాదనలు మండల ప్రజల, ప్రతిపక్ష పార్టీలు, కుల సంఘాలు నుంచి వినిపిస్తున్నాయి. ప్రభుత్వ అధికారులు దోమల నివారణకు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి..

# పరిసరాల పరిశుభ్రత... అందరి బాధ్యత









ఎంతో నిబద్ధతతో వైద్య సేవలు అందిస్తున్నారని వైద్యాధికారి డాక్టర్ శ్రీధర్ ను ప్రశంసించారు. తెలంగాణ డయాగ్నస్టిక్ సెంటర్ ద్వారా రోగులకు ఉచితంగా రక్త పరీక్షలు నిర్వహించడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ల్యాబ్ టెక్నీషియన్ గా విధులు నిర్వహిస్తున్న భూక్యా గోపిని భుజం తట్టి అభినందించారు. మందుల విభాగంలో ఏయే వ్యాధులకు మందులు ఉన్నాయోనని ఫార్మసిస్టు నరసింహారావును అడిగి తెలుసుకున్నారు.వర్షాకాలంలో జ్వరాల తీవ్రత అధికంగా ఉండే అవకాశం ఉన్నందున అన్నిరకాల మందులు ముందుగానే సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. ఆసుపత్రి ఆవరణలో హెల్త్ డైరెక్టర్ రవీంద్ర నాయక్, డిఎంహెచ్ఓ జయలక్ష్మిలు మొక్కలు నాటారు.అనంతరం పీహెచ్సీ సిబ్బందితో జరిగిన సమావేశంలో హెల్త్ డైరెక్టర్ మాట్లాడుతూ చుట్టూ ఉండే పరిసరాలు శుభ్రంగా ఉంచుకుంటే ఏ రోగాలు దరికి చేరవన్నారు. పరిశుభ్రతను సామాజిక బాధ్యతగా భావించి ప్రతి పౌరుడు తమ ఇంటితోపాటు గ్రామాన్ని కూడా శుభ్రంగా ఉంచేందుకు కృషి చేయాలని, ఈ దిశగా వైద్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రస్తుతం భద్రాద్రి జిల్లాలో మునుపటి కంటే మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని, ప్రతి ప్రభుత్వ వైద్యశాలలలో సౌకర్యాలు మెరుగుపరుస్తున్నామని తెలిపారు. సీజనల్ వ్యాధులు ప్రబలే ఈ సమయంలో ఆసుపత్రిలో పనిచేసే వైద్య సిబ్బందితో పాటు క్షేత్రస్థాయి సిబ్బంది కూడా అప్రమత్తంగా ఉండాలని, ఈ ప్రాంతంలో మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా జ్వరాలు అధికంగా ప్రబలుతాయి కాబట్టి క్షేత్రస్థాయిలో మానిటరింగ్ తప్పనిసరి అని సూచించారు. విష జ్వరాలకు కారణమైన దోమలను లార్వాదశలోనే అంతం చేయాలని అన్నారు. పాత రికార్డులను పరిశీలించి ముందస్తు ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ వైద్య శాలల్లో అందుబాటులో ఉన్న రక్త పరీక్షా కేంద్రాలను ప్రజలందరూ వినియోగించుకునేలా అందరికీ తెలియపరచాలని కోరారు.

### ఆర్ఎంపీలు హద్దులు దాటొద్దు

చర్ల మండలంలో ఆర్ఎంపీలు హద్దు మీరిన వైద్యం చేస్తున్నారని ఈ మధ్యన ఆర్.ఎం.పి వైద్యం వికటించి మరణాలు కూడా సంభవించాయని సూర్య దినపత్రిక విలేకరి హెల్త్ డైరెక్టర్ దృష్టికి తీసుకురాగా ఆయన స్పందిస్తూ ఆర్ఎంపీలు తమకు నిర్దేశించిన పరిధి ప్రకారం మాత్రమే ప్రథమ చికిత్స చేయాలి కానీ హద్దులు మీరి వైద్యం చేసి రోగుల ప్రాణాలతో చెలగాటమాడొద్దని వారు గీత దాటితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. మండలంలోని ఆర్ఎంపీలు అందరితో సమావేశం నిర్వహించి వారికి సూచనలు హెచ్చరికలు జారీ చేయాలని వైద్యాధికారి డాక్టర్ శ్రీధర్ ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏవో డాక్టర్ మధు వరుణ్, అదనపు జిల్లా వైద్యాధికారి డాక్టర్ చైతన్య, మలేరియా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ స్పందన, టీవీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పుల్లారెడ్డి, డి ఐ ఓ డాక్టర్ తేజశ్రీ, కొయ్యూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# సిపిఐ పాల్వంచ పట్టణ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**పట్టణ కార్యదర్శిగా అడుసుమిల్లి సాయిబాబా**

**సహాయ కార్యదర్శిగా ఉప్పుశెట్టి రాహుల్**

**81 మందితో నూతన పట్టణ సమితి, 21 మందితో నూతన కార్యవర్గం ఏర్పాటు**







**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)**– సిపిఐ పాల్వంచ పట్టణ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.పట్టణ పరిధిలోని లారీ అసోసియేషన్ హాల్‌లో జరిగిన సిపిఐ పాల్వంచ పట్టణ 19వ మహాసభ జరిగింది. వివిధ సమస్యలపై చర్చించి డిమాండ్ల సాధనకు తీర్మానాలు చేశారు. అనంతరం నూతనంగా 81మందితో పట్టణ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణ కార్యదర్శిగా అడుసుమిల్లి సాయిబాబా, సహాయ కార్యదర్శిగా ఉప్పుశెట్టి రాహుల్‌లు తిరిగి ఎన్నిక అయ్యారు. వారితో పాటు 21 మందితో కార్యవర్గం, 91 మందితో కౌన్సిల్ సభ్యులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# నేడు ప్రజావాణి



**కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్ న్యూస్)**– కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ తెలిపారు. ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

# నీట్ కౌన్సిలింగ్ కోసం మైనారిటీ స్టేటస్ సర్టిఫికేట్ తప్పనిసరి

**మైనారిటీ స్టేటస్ సర్టిఫికేట్‌కు దరఖాస్తు చేసుకోండి**

**జిల్లా మైనారిటీ అధ్యక్షులు యాకూబ్ పాషా**



**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)** – ఈ నెల 21న ప్రారంభం కానున్న నీట్ కౌన్సిలింగ్ కు హాజరయ్యే మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులు 'మైనారిటీ స్టేటస్' సర్టిఫికేట్ కూడా కౌన్సెలింగ్ లో తప్పకుండా సమర్పించాలని, దీని కొరకు స్థానిక ఈ–సేవ సెంటర్ లలో దరఖాస్తు చేసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు. నీట్ ద్వారా ఎంబీబీఎస్, బీడీఎస్, బీడీఎస్ నర్సింగ్ లలో ప్రవేశాలు జరుగుతాయని అన్నారు. గతంలో ఈ సర్టిఫికేట్ విద్యార్థులు తాము చదివిన పాఠశాలల నుండి పొందేవారని, రాష్ట్ర రెవిన్యూ శాఖ వారు గతంలో విడుదల చేసిన జీ.ఓ ప్రకారం విద్యార్థులు తహశీల్దార్ కార్యాలయం నుండే మైనారిటీ స్టేటస్ సర్టిఫికేట్ పొందాలని, ఇందుకు గాను రెవిన్యూ శాఖ విడుదల చేసిన దరఖాస్తు ఫారంతో పాటు ఓ.సి, బిసి–సి, బిసి–ఈ, బిసి– బి కుల సర్టిఫికేట్ , 10వ తరగతి టి.సి, అధార్ కార్డు లేదా రేషన్ కార్డు, నీట్ –2025, ర్యాంక్ కార్డుతో ఈ–సేవ సెంటర్లో దరఖాస్తు చేసుకోవలసి ఉంటుందని తెలిపారు. కావున మైనారిటీ వర్గాలకు చెందిన ముస్లింలు, క్రిస్టియన్ లు, సిక్కులు, జైనులు, బౌద్ధులు, జోరాస్ట్రియన్ లు ఈ విషయాన్ని గమనించాలని అన్నారు. ఇతర సమాచారం కోసం మరియు మైనారిటీ స్టేటస్ దరఖాస్తు ఫారం కొరకు 8520860785, నంబర్ కు సంప్రదించాలని తెలిపారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)**– కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్ జిల్లా ఇంచార్జ్,రాష్ట్ర రవాణా, బిసి శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఇంట్లో ఆశాడ మాస బోనాలు సందర్భంగా ఏర్పాటు చేసిన తెనేటి విందుకు సహచర ఎమ్మెల్యేలందరితో కలిసి ముఖ్య అతిధి గా హాజరైన తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి నీ ఎమ్మెల్యే కోరం కనకయ్య మర్యాద పూర్వకంగా కలిశారు.

# సీతారాముల వారి కళ్యాణ మహోత్సవానికి వినియోగించే కోటి గోటి తలంబ్రాలు తయారీకి వడ్లగింజ లకు ప్రత్యేక పూజలు



**భద్రాచలం టౌన్, సూర్య (మేజర్ న్యూస్)**– శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించే విషయం అందరికీ తెలిసిందే. 2026 శ్రీరామనవమి స్వామివారి కళ్యాణ మహోత్సవంలో వినియోగించే కోటి గోటి తలంబ్రాల తయారీకి జయశంకర్ భూపాలపల్లి జిల్లా, శ్రీరామదాసు భక్త మండలి వారు ఆదివారం వేదబ్రాహ్మణుల మంత్రోచ్చారణల నడుమ వడ్ల పూజ నిర్వహించి కార్యక్రమానికి అంకురార్పణ నిర్వహించారు. ఈ వడ్లను రామదాసు తిరుపతమ్మ, తిరుపతి దంపతులు వారి స్వంత క్షేత్రంలో పలుమార్లు పూజలు నిర్వహించి పండిస్తారు. ఇలా పండించిన వడ్లను భక్తుల సహకారంతో అత్యంత భక్తిశ్రద్ధలతో గోటితో ఒలిపించి సీతారాముల కళ్యాణానికి వినియోగిస్తామని ఈ కార్యక్రమాన్ని 9 ఏళ్లుగా నిర్వహిస్తున్నామని రామదాసు తిరుపతి తెలిపారు. శ్రీరామదాసు భక్తి మండలి చెల్పూర్ వారు గత తొమ్మిది సంవత్సరాలుగా భద్రాచల సీతారాముల కళ్యాణానికి శ్రీరామదాసు తిరుపతి సొంత క్షేత్రంలో పండించిన వడ్లను భక్తుల సహకారంతో గోటితో ఒలిపించి తలంబ్రాలుగా అందిస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా నేడు స్వామివారి సన్నిధిలో పంటకు వినియోగించే విత్తనపు వడ్లకు ఆలయ పూజారులచే పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, టెంపుల్ ఇంచార్జ్ సాయిబాబా, సీసీ శ్రీనివాసరెడ్డి, భక్త రామదాసు పదవతరం వారసుడు కంచర్ల శ్రీనివాసరావు, రామభక్తులు, పాల్గొన్నారు. ఉషారాణి కొమ్మిడి రజిత రెడ్డి విజయ టీచర్ రమ అంజలి మొదలైనవారు పాల్గొన్నారు.

# పోచమ్మ తల్లి అమ్మవారికి వెండి కిరీటం సమర్పించిన రాజులపూడి కుటుంబం



**చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)** – భక్తులు తమ భక్తిని, నమ్మకాన్ని, కృతజ్ఞతను వ్యక్తం చేయడానికి అమ్మవారికి కిరీటాన్ని బహుమతిగా సమర్పిస్తారు. ఈ కిరీటం సాధారణంగా వెండితో చేయబడి, విలువైన రాళ్లతో అలంకరించబడి ఉంటుంది. అలాంటి సుమారు కిలోన్నర 500గ్రాముల కిరీటాన్ని సింగరేణిలో ఏరియా స్టోర్స్‌లో ఫిట్టర్‌గా విధులు నిర్వహించిన, బాబుక్యాంప్ కు చెందిన భక్తుడు రాజులపూడి సాంబమూర్తి ఆదివారం సమర్పించారు. ఆయన ఎంతో భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పూజిస్తూ ఉంటారు.ఆయన మొదటిగా పాల్వంచ పెద్దమ్మ తల్లి గుడి లో అమ్మవారికి కూడా కిరీటం సమర్పించారు. కాగా ఇది రెండో కిరీటం బాబుక్యాంప్ పోచమ్మ తల్లి కి సమర్పించారు. దీని విలువ రూ 60వేలు ఉంటుందని గుడి కమిటీ వారు తెలిపారు. ఇలా ఆయన తమ భక్తిని వివిధ రూపాల్లో వ్యక్తపరుస్తూ అమ్మవారికి కిరీటాలను సమర్పిస్తుంటారు. ఈ కార్యక్రమం లో వారి కుటుంబ సభ్యులు రాజులపూడి సుభారాణి, శ్రీషిత,నాగసాయి ప్రాధ్యుత , బేబీ సరోజ, నాగేంద్ర, శ్యామల, శ్రీనిజ, సాయి, సూర్యప్రకాష్, కూసాన నరేందర్, వేముల నరేష్, చీకట్ల చంద్రయ్య, సదమోహన్, కమల్, గుండు మల్లికార్జున్, తాతిదారులు పాల్గొన్నారు.

# ఇల్లందు ఏరియా సింగరేణి అభివృద్ధికి కృషిచేసిన జనరల్ మేనేజర్లు వీరే



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)**– సింగరేణి కాలరీస్ కంపెనీ ఇల్లెందు ఏరియాలో ఎంతో మంది జనరల్ మేనేజర్లు సమర్ధవంతంగా పనిచేసి సింగరేణి సంస్థ అభివృద్ధికి కృషిచేసారు. 1986 నుండి 2024 వరకు 38 సంవత్సరాలలో ఇల్లెందులో సింగరేణి సంస్థకు 21 మంది జనరల్ మేనేజర్లుగా పనిచేసారు. 1984, 1985లో సింగరేణి కాలరీస్ కంపెనీ ఇల్లెందు ఏరియాలో సి. ఎస్. పనాస్కర్ ఎడిషినల్ చీఫ్ మైనింగ్ ఇంజినీర్ గా పనిచేసారు. అప్పట్లో ఎడిషినల్ చీఫ్ మైనింగ్ ఇంజినీర్ ఇల్లెందు ఏరియాకు అధిపతిగా ఉండేవారు. తర్వాత కాలంలో ఇల్లెందులో సింగరేణి సంస్థకు జనరల్ మేనేజర్లుగా టి. గోపాలరావు, ఎన్.బి.కె.మూర్తి, ఆర్.వి.ఎస్.ఎన్.రాజు, కె.ఆర్.సి.రెడ్డి, ఎస్.ఆర్. సోన్వాల్కర్, ఎం.కె. బెంజమిన్, జి. సంగమేశ్వరరావు, ఎ.పురుషోత్తం, కె.జె. అమర్ నాథ్, ఆర్.ఎస్.మంత్రి, డి.సురేష్, కె. సుగుణాకర్ రెడ్డి, కె.వి.రమణమూర్తి, యం.విజయబాబు, వై.రాజేశ్వర రెడ్డి, కె. లక్ష్మీనారాయణ, ఎం. సురేష్, పి.వి. సత్యనారాయణ, ఎం.సుబ్బారావు, ఎం. షాలెం రాజు, జాన్ ఆనంద్ పనిచేసారు. ప్రస్తుతం ఇల్లెందు ఏరియా జనరల్ మేనేజర్ వీసం కృష్ణయ్య 2024 డిసెంబర్ 1వ తేదీ నుండి పనిచేస్తున్నారు. గతంలో పనిచేసిన జనరల్ మేనేజర్లలో నలుగురు చీఫ్ జనరల్ మేనేజర్లు ఉండడం విశేషం. ఇల్లెందులో చీఫ్ జనరల్ మేనేజర్ ఎ. పురుషోత్తం నాలుగు సంవత్సరాల ఏడు నెలల పాటు అత్యధిక కాలం పనిచేసారు. జనరల్ మేనేజర్ జి. సంగమేశ్వరరావు నాలుగు సంవత్సరాలు పైగా పనిచేసారు. జి. సంగమేశ్వరరావు అక్టోబర్ 14, 1996 నుండి నవంబర్ 30, 2000 వరకు పనిచేయగా ఎ. పురుషోత్తం డిసెంబర్ 1, 2000 నుండి జూన్ 30, 2005 వరకు పనిచేసారు.

**కంపెనీ అధిపతులను కూడా తెలుసుకుందాం**

నూరేళ్లలో సింగరేణి ప్రగతి రథ సారథులు 1921 నుండి వంద సంవత్సరాలలో ఎంతో మంది సింగరేణి కాలరీస్ కంపెనీకి అధిపతులుగా సారథ్యం వహించి సమర్ధవంతంగా పనిచేసి సింగరేణి సంస్థ అభివృద్ధికి కృషి చేసారు.సింగరేణి కాలరీస్ కంపెనీ 1920 డిసెంబర్ 23వ తేదిన అవిర్భవించింది. 'ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్' అను పేరుతో హైదరాబాద్ కంపెనీల చట్టం కింద పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా స్థాపించబడినది. 1921 నుండి 2023 వరకు సింగరేణి కాలరీస్ కంపెనీ అధిపతులుగా 36 మంది పనిచేసారు. 1921 నుండి 1972 వరకు సింగరేణి సంస్థకు 17 మంది చైర్మన్లుగా పనిచేసారు. అప్పట్లో సింగరేణి కాలరీస్ కంపెనీకి చైర్ పర్సన్ అధిపతిగా ఉండేవారు. సింగరేణి సంస్థకు మొట్టమొదటి చైర్ పర్సన్ గా సర్ గోర్డన్ ఫ్రేసర్ 1921 నుండి 1934 వరకు అత్యధిక కాలం పనిచేసారు. 1934 నుండి 1942 వరకు ఎల్.సి. క్రోస్తేఫ్ చైర్మన్లుగా పనిచేసారు. తర్వాత కాలంలో సింగరేణి సంస్థ చైర్ పర్సన్ సర్ రాబర్ట్ డెన్నిస్టన్, జహీద్ హుస్సేన్, నవాబ్ లియాకత్ జంగ్ బహదూర్, నవాబ్ మోయిన్ నవాబ్ జంగ్ బహదూర్, డి.ఆర్. ప్రధాన్, సి.వి.ఎస్.రావు, డా జి.యస్. మేల్కోటే, కె. వెంకట రావు, ఎస్.జె. తారాపోర్, పి.యం. నాయక్, ఆర్.ప్రసాద్, ఆర్.ఎస్. కృష్ణ స్వామి, పి.యం. నాయక్, యం.పి. పాయ్, వి.కె. రావు పనిచేసారు. 1972 నుండి 2023 వరకు 51 సంవత్సరాలలో సింగరేణి కాలరీస్ కంపెనీకి 19 మంది చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్లు పనిచేసారు. కె.ఐ. విద్యాసాగర్, బి.ఎన్. రామన్, సి.ఎన్. శాస్త్రి, యస్. సంతానం, పి.కె.దొరై స్వామి, ఎ. వల్లిఅప్పన్, ఎ.యం. అహ్మద్, జి.పి.రావు, వి. గోవింద రాజన్, కె.వల్లిఅప్పన్, ఆర్.వి. కృష్ణన్, పి.పి. విలియమ్స్, యం.సి.మహాపాత్ర, పి.వి. భిడే, ఎ.పి.వి.యన్.శర్మ, ఆర్. హెచ్. ఖ్వాజా, ఎన్.నర్సింగ్రావు, సుతీర్థ భట్టాచార్య, ఎన్. శ్రీధర్ సింగరేణి సంస్థకు చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్లు పనిచేసారు. ప్రస్తుతం ఎన్. బలరాం సింగరేణి కాలరీస్ కంపెనీ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్గా ఉన్నారు. సింగరేణి కాలరీస్ కంపెనీ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్గా ఎన్. శ్రీధర్ 2015 నుండి 2023 వరకు అత్యధిక కాలం పనిచేసారు.

# బోనం ఎత్తిన మాజీ ఎమ్మెల్యే హరిప్రియ



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)– ఆషాఢ మాసం మూడవ ఆదివారం బోనాల పర్వదినాన్ని పురస్కరించుకొని ఇల్లందు పట్టణంలోని చెరువు కట్ట వద్ద గల శ్రీ పెద్దమ్మ తల్లి అమ్మవారి ఆలయం నందు ఆలయ కమిటీ వారి ఆహ్వానం మేరకు ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్, భారత రాష్ట్ర సమితి వ్యవస్థాపక సభ్యులు దిండిగాల రాజేందర్ పార్టీ శ్రేణులతో కలిసి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మాజీ కౌన్సిలర్ కటకం పద్మావతి ఆహ్వానం మేరకు చెరువు కట్ట కాళీమాత అమ్మవారి గుడిలో బోనమెత్తి శివసత్తులతో కలిసి మేళతాళాలు మంగళ వాయిద్యాలతో, భక్తుల ఆనందోత్సవాల మధ్య అమ్మవారికి బోనాన్ని సమర్పించి, ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ ఆ అమ్మవారి ఆశీస్సులు ఇల్లందు నియోజకవర్గ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండే ప్రజలందరూ సుభిక్షంగా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యమ నాయకులు సిలివేరి సత్యనారాయణ, పట్టణ మహిళా అధ్యక్షురాలు నెమలి ధనలక్ష్మి, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఇల్లందు ఏరియా వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ జాఫర్ హుస్సేన్, సోషల్ మీడియా, యువజన విభాగం గిన్నారపు రాజేష్, సత్తాల హరికృష్ణ, కాసాని హరి ప్రసాద్ యాదవ్, సోషల్ మీడియా, యువజన విభాగం నాయకులు ఎంటెక్ మహేందర్, మున్సిపల్ మాజీ వార్డ్ కౌన్సిలర్లు వాంగుడోత్ తార, ఇల్లందు మండల ప్రధాన కార్యదర్శి ఖమ్మంపాటి రేణుక, ఉపాధ్యక్షురాలు కడగళ్ల, నారాయణమ్మ, పింక్ లోదు, మదర్ బి, కుమారి మౌనిక, ఇల్లందు పట్టణ యువజన నాయకులు ఎస్.కె చాంద్ పాషా, చిన్నారి,నెమలి నిఖిల్, వార రమేష్, బోల్ల గోపి, రఘువీర్ రెడ్డి, కొండూరు రవికాంత్, దుంపటి కృష్ణయ్య, బజారు సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో మెగా ఆధార్ క్యాంపు



**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

భద్రాచలం,సూర్య (మేజర్ న్యూస్)– ఈనెల 14, 15, 16 తేదీలలో భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో మూడు రోజులపాటు మెగా ఆధార్ క్యాంపు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల, బూర్గంపాడు మండలాలకు చెందిన ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు తమ ఆధార్ కార్డులలో పేరులో తప్పులు, పుట్టిన తేదీ, చిరునామా, లింగం, ఫోటో, మొబైల్ నంబర్, ఐరిస్, ఫింగర్‌ప్రింట్ వంటి బయోమెట్రిక్ వివరాలలో సవరణలు చేయించు కోవచ్చు. అలాగే ఇప్పటివరకు ఆధార్ నమోదు చేయించుకోని పిల్లలు, వృద్ధులు, ఇతర వర్గాలకు చెందిన వారు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని ఆధార్ నమోదు చేసుకోవచ్చని సూచించారు.అయితే ఆధార్ సవరణలు చేయించుకోవాలనుకునే వారు సంబంధిత నిర్దేశించిన ధ్రువపత్రాలను తప్పనిసరిగా వెంట తీసుకురావాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఆయన పేర్కొన్నారు. అవసరమైన సిబ్బందిని నియమించి, క్యూలైన్, కౌంటర్లు, సహాయక బృందాలతో పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.ఈ అవకాశాన్ని స్థానిక ప్రజలు వినియోగించుకుని తమ ఆధార్ సమాచారం సరిచేసుకోవాలని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ విజ్ఞప్తి చేశారు.

# రోటరీ క్లబ్ కొత్తగూడెం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం




కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్) – రోటరీ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం ఆధ్వర్యంలో 40 వ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవము స్థానిక ఐఎంఏ హాల్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. 40 వ నూతన అధ్యక్షుడిగా జక్కుల రవికుమార్ ప్రమాణస్వీకారం చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రోటరీ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 3150 ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ తాళ్ళ రాజశేఖర్ రెడ్డి పాల్గొని రోటరీ కబ్ నూతన అధ్యక్షులు, సభ్యులతో ప్రమాణ స్వీకార చేయించారు. మరో ముఖ్య అతిథి కొత్తూరు సంజీవరావు మాట్లాడుతూ రోటరీ క్లబ్ సేవలు అభినందనయం అని కొనియాడారు. అసిస్టెంట్ గవర్నర్ పి శ్రీమహాలక్ష్మి కొత్త సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించి క్లబ్ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భముగా ముఖ్య అతిథి మాట్లాడుతూ కొత్తగూడెం రోటరీ క్లబ్ అగ్రస్థాల్లో ఉందని రోటరీ లింబ్ సెంటర్ ద్వారా కృత్రిమ పాదాలు అందించడము ద్వారా సమాజానికి సేవ చేస్తున్నారని, అదేవిధంగా రాబోయే కాలంలో కొత్త ప్రాజెక్టులను తీసుకొని వచ్చి ప్రజలకు మరింత సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నూతన సెక్రటరీ శ్రీరామనేని చలపతిరావు , పిడిజి అబ్రహం, క్లబ్ ట్రైనర్ ఆనంద్ కుమార్ అడ్వైజర్ అంకం పాపయ్య , సిరిమల్ల సత్యనారాయణ, డాక్టర్ ప్రసన్నకుమార్, మాజీ అధ్యక్ష కార్యదర్శులు సుజాత, దుర్గారాణి పాల్గొన్నారు.

# ఉద్యోగులు పదవీ విరమణ అనంతరం సమాజసేవ చేయాలి

**రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**



పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్) – ఉద్యోగులు 61 సంవత్సరాలు దాటిన తరువాత పదవీ విరమణ అనంతరం సమాజసేవ చేయాలి అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. కే టి పి ఎస్ రిటైర్డ్ గ్రేడ్–1 ఫోర్ మెన్ మల్లెల వీరనారాయణ ఉద్యోగ విరమణ, షష్టిపూర్తి సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన సభలో కొత్వాల మాట్లాడారు. ఆదివారం పాల్వంచ మండలం పరిధి జగన్నాధపురం లోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో వీరనారాయణ కు కొత్వాల శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. వీరనారాయణ దంపతులకు ఉద్యోగ విరమణ షష్టిపూర్తి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిఆర్ వికేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జెన్ కో సెక్రటరీ చారుగుండ్ల రమేష్, పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్, జగన్నాథం అజీత్, కొత్వాల శివేంద్ర వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# దశ దిశ కార్యక్రమం పాల్గొన్న "కోనేరు"

పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)– మండలపరిధిలోని సూరారం గ్రామానికి చెందిన నువ్వుల నాగరత్నమ్మ దశ–దిశ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కోనేరు సత్యనారాయణ(చిన్ని) పాల్గొని నివాళులర్పించి వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రవి రాంబాబు,హరిహరన్ యాదవ్,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సినిమా రంగం ఒక గొప్ప నటుడుని కోల్పోయింది

**ద్రవిడియన్ ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ స్టేట్ జనరల్ సెక్రెటరీ గద్దల రమేష్**



పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)– ప్రముఖ సినీనటుడు కోట శ్రీనివాసరావు మరణం తెలుగు సినీ రంగానికి తీరాని లోటని ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ స్టేట్ జనరల్ సెక్రెటరీ గద్దల రమేష్ పేర్కొన్నారు. రమేష్ ఆదివారం మాట్లాడుతూ కోట శ్రీనివాసరావు విభిన్న పాత్రలను పోషించి ప్రేక్షక హృదయాల్లో తన స్థానాన్ని పదిల పరుచుకున్నారన్నారు. వారి మరణంతో సినిమా రంగం ఒక గొప్ప నటుడిని కోల్పోయిందని విచారం వ్యక్తం చేశారు. ప్రతి పాత్రను తను మాత్రమే చేయగలడన్నాంత అంత గొప్పగా వైవిధ్యభరితమైన పాత్రలు ప్రేక్షకుల అభిమానాన్ని చురగొన్నారన్నారు. 4 దశాబ్దాల పాటు సినీ రంగానికి ఆయన చేసిన కళాసేవ, పోషించిన పాత్రలు, చిరస్మరణీయం, విలన్ క్యారెక్టర్ ఆర్టిస్టుగా ఎన్నో మధురమైన పాత్రలు తెలుగు ప్రేక్షకుల మదిలో శాస్వంతగా నిలిచిపోతాయని అన్నారు భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన పోషించిన విభిన్న పాత్రలతో తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా కోట శ్రీనివాసరావు ఉంటారన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కసరత్తు

**మండల అధ్యక్షుడు రమేష్ ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశం**

**గ్రామాల్లో బిజెపి పార్టీకి ఆదరణ పెరుగుతోందన్న రమేష్**




జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) – మండలంలోని బేతాలపాడు గ్రామంలో ఆదివారం బిజెపి మండల అధ్యక్షుడు భూక్యా రమేష్ అధ్యక్షతన మండల కార్యవర్గ సమావేశం జరిగింది. రమేష్ మాట్లాడుతూ ప్రధాన మంత్రిగా నరేంద్ర మోడీ 11ఏళ్ల పాలనను దిగ్విజయంగా పూర్తి చేసారని, మోడీ దేశ ప్రజల కొరకు అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. మోడీ పథకాలు గ్రామాల్లో ప్రతి ఇంటికి చేరుతున్నాయని, తద్వారా బిజెపి పార్టీకి గ్రామాల్లో రోజురోజుకు ఆదరణ పెరుగుతుందని తెలిపారు.కార్యవర్గ సమావేశంలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ గెలుపునకు అనుసరించాల్సిన ప్రణాళికలపై చర్చించామని, సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు ఇంచార్జ్ ల నియామకం, గ్రామ స్థాయిలో పార్టీ లో చేరికలు, పార్టీ నీ సంస్థాగతంగా బలోపేతం చేయడంపై చర్చించడం జరిగిందని బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు రమేష్ పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి నిమ్మటూరి రామారావు, ఉపాధ్యక్షులు ధారావత్ బాలకిషన్, యువమోర్చా అధ్యక్షుడు గుగులోత్ రాంబాబు, గిరిజన మోర్చా అధ్యక్షుడు భూక్యా రవి, సోషల్ మీడియా కన్వీనర్ భూక్యా చరణ్,సెక్రటరీ గుగులోత్ బాబులాల్ పాల్గొన్నారు.

# గౌడ కులస్తుల వనమహోత్సవం

**బొడ్రాయి ముత్యాలమ్మలకు జలాభిషేకం**



గుండాల, సూర్య (మేజర్ న్యూస్) – వర్షాలు సమృద్ధిగా కురవాలని, పిల్లా పాపలు చల్లంగా చూడాలని,పాడి పంటలు మంచిగా పండాలని బొడ్రాయి, ముత్యాలమ్మలకు గౌడ కులస్తుల ఆధ్వర్యంలో జలాభిషేకం చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని గౌడ కులస్తులు వన భోజనాలకు వెళ్లారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని గ్రామ దేవతలైన బోడ్రాయి, ముత్యాలమ్మలకు దీప, ధూప నైవేద్యాలతో పాటు జలాభిషేం నిర్వహించారు. అనంతరం వర్షాలు సమృద్ధిగా కురవాలని, పాడి పంటలు పండాలని ఆయా దేవతలను వేడుకున్నారు. అనంతరం స్థానిక కిన్నెరసాని నదికి వనభోజనాలకు వెళ్లారు. ఆచార సాంప్రదాయాలతో వన దేవతలను మొక్కి నైవేద్యాలను సమర్పించారు. కిన్నెరసాని నదిలో జలకాడుతూ సందడి చేశారు. దీంతో మండల కేంద్రంలో పండుగ వాతావరణం చోటు చేసుకుంది.

# సిఎం దృష్టికి ఖమ్మం ఇళ్లస్థలాల సమస్య

-వాస్తవాలను ప్రజలకందించాలి

-విలువలు పాటిస్తూ వృత్తి గౌరవాన్ని పెంచుకోవాలి

-రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

-ఘనంగా టియూడబ్ల్యూజె(ఐజెయు) నగర కమిటీ మహాసభ





ఖమ్మం (సూర్య బ్యూరో):

ఖమ్మం జర్నలిస్టుల ఇళ్లస్థలాల సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. టియూడబ్ల్యూజె(ఐజెయు) ఖమ్మం నగర మహాసభ జెడ్పీ సమావేశ మందిరంలో ఆదివారం నగర అధ్యక్షులు మైసా పాపారావు అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజాస్వామ్య విలువలకు భంగం కలిగించకుండా చేసే బాధ్యత జర్నలిస్టులకుందన్నారు. వాస్తవాలను ప్రజలకందించి వృత్తిని విలువను పెంపొందించుకోవాలన్నారు. తన 40 ఏళ్ల రాజకీయ జీవితంలో జర్నలిస్టులతో తనకెంతో అనుబంధం ఉందన్నారు. వారి సమస్యలు తెలుసనని, తప్పకుండా ఖమ్మం జర్నలిస్టుల ఇళ్లస్థలాల సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ సమస్య పరిష్కారానికి ఇప్పటికే కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. కలెక్టర్ ఇచ్చిన నివేదిక ఆధారంగా సిఎంను కలిసి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. హెల్త్‌కార్డులు, అక్రిడేషన్లు, పెన్షన్లు తదితర సమస్యలపై రాష్ట్రస్థాయిలో చర్చిస్తామన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఐజెయును అభినందించారు.

ప్రభుత్వ ఇన్సూరెన్స్ పథకంలో జర్నలిస్టులను చేర్చండి : రాం నారాయణ

ప్రభుత్వ ఇన్సూరెన్స్ పథకంలో జర్నలిస్టులను కూడా చేర్చాలని టియూడబ్ల్యూజె(ఐజెయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాం నారాయణ కోరారు. నగర మహాసభలో ఆయన మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పుకు, ఖమ్మం ఇళ్లస్థలాల జీఓకు సంబంధం లేదన్నారు. హెల్త్‌కార్డులు పని చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. వెంటనే అక్రిడేషన్లు ఇవ్వాలని, జర్నలిస్టులపై జరిగే దాడులను నియంత్రించాలని కోరారు. ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, టియూడబ్ల్యూజె(ఐజెయు) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సామినేని మురారి, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావ్, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి వనం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంకటేశ్వరరావు, కోశాధికారి శివానంద, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి కనకం సైదులు, సీనియర్ జర్నలిస్టు నలజాల వెంకట్రావ్, కెమెరామెన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఆలస్యం అప్పారావు, ఫొటో జర్నలిస్టుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కమతం శ్రీనివాస్, డెస్క్ జర్నలిస్టు అధ్యక్షులు కొమ్మినేని ప్రసాదరావు, సీనియర్ జర్నలిస్టులు భూపాల్, మహేందర్, మెహియుద్దీన్, నామా పురుషోత్తం, పసుపులేటి సత్యనారాయణ, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు. జాతీయ గీతం ఆలాపనతో మహాసభ ప్రారంభమైంది. సంతాప తీర్మానం కనకం సైదులు ప్రవేశపెట్టగా మహాసభ నివాళులర్పించింది. నగర కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస్ అతిథులను వేదికపైకి ఆహ్వానించారు.

పలు సమస్యలపై మంత్రి తుమ్మలకు వినతి

మహాసభలో మంత్రి తుమ్మలకు జర్నలిస్టుల సమస్యలపై టియూడబ్ల్యూజె(ఐజెయు) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంకటేశ్వరరావు వినతి పత్రం అందచేశారు. ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ జర్నలిస్టుల ఇళ్లస్థలాల నిమిత్తం గత ప్రభుత్వం కేటాయించిన భూమిని స్తంభాద్రి జర్నలిస్ట్ హౌజింగ్ సొసైటీకి అప్పగించాలని వినతిపత్రంలో కోరారు. అలాగే హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో జర్నలిస్టుల కోసం ప్రత్యేకంగా మీడియా పిఆర్ఓ లేదా లైజనింగ్ ఆఫీసర్‌ను నియమించాలని కోరుతూ వినతిపత్రం అందచేశారు.



ఖమ్మం నగర కమిటీ ఎన్నిక



టియూడబ్ల్యూజె(ఐజెయు) ఖమ్మం నగర కమిటీని మహాసభలో ఎన్నుకున్నారు. అధ్య క్షులుగా చెరుకుపల్లి శ్రీనివాసరావు (సూర్య), ప్రధాన కార్య దర్శిగా జనర్దనా చారి (నవ భూమి), కోశాధికారిగా ఏలూరు వేణుగో పాల్(న్యూస్‌బూమ్) ఎన్నికయ్యారు.

ఖమ్మం ప్రెస్‌క్లబ్ కమిటీ ఎన్నిక



టియూడబ్ల్యూజె(ఐజెయు) అనుబం ధమైన ఖమ్మం ప్రెస్‌క్లబ్ నూతన కమిటీని మహాసభలో ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా నామా పురుషోత్తం(మ నం), ప్రధాన కార్య దర్శిగా శీలం శ్రీని వాస్(నమస్తే తెలంగాణ), కోశాధి కారిగా కళ్యాణ్ చక్రవర్తి (ముద్ర) ఎన్నికయ్యారు.

ఎలక్ట్రానిక్ మీడియా నగర కమిటీ ఎన్నిక



ఎలక్ట్రానిక్ మీడియా నగర కమిటీని మ హాసభలో ఎన్నుకున్నారు. అధ్యక్షు లుగా గుండ్ల రాంబాబు(10 టివి), ప్రధాన కార్య దర్శిగా కారు మంచి శ్రీనివాస్(సాక్షి టివి), కోశాధికారి వందనపు ఉమేష్ (స్టూడియో ఎన్) ఎన్నికయ్యారు.

# భార్యను హత్య చేయించిన భర్త మదన్ అరెస్ట్

కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)

అక్రమ సంబంధం పెట్టుకుని తన భార్యని హత్య చేయించిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం కామేపల్లి మండలం కు చెందిన ముఖ్య మదన్ అదే మండలానికి చెందిన అస్లీ అనే మహిళతో అక్రమ సంబంధం పెట్టుకొని ఆమెను తీసుకొచ్చి కొనిజర్ల మండలంలో విక్రమ్ నగర్ గ్రామంలో గత కొన్నేళ్లుగా కాపురం పెట్టాడు అసలీకి అప్పటికే ఇద్దరు ఆడపిల్లలు ఉండగా ఆపరేషన్ చేయించుకుని పిల్లలు పుట్టరాణి తెలియడంతో మదన్ విక్రమ్ నగర్ చెందిన మరో యువతను వివాహం చేసుకున్నాడు. అప్పటినుండి అసలీకు మదన్ రెండో భార్యకు తరచుగా గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎలాగైనా హస్లీ పీడను వదిలించుకోవాలని అనుకున్న మదన్ తన మిత్రులు కొనిజర్లకు చెందిన చల్ల నాగేశ్వరావు బసవపురం గ్రామానికి చెందిన తమ్మిశెట్టి నరసింహారావు సహకారంతో హస్లీని తీసుకొని రెండో భార్యకు చేతబడి చేయిద్దామని నమ్మబలికి సూర్యాపేట జిల్లా కోదాడ మండలం చింతలపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని కిష్టారం అడవుల్లోకి తీసుకెళ్లారు. అక్కడ ఏదో పసరు అని చెప్పి గుర్తు తెలియని విషయం ఆమె గొంతులో పోసి ముగ్గురు కలిసి హస్లీని గొంతు నులిపి హత్య చేశారు .అనంతరం గుర్తు సప్పుడు కాకుండా ఎవరికి వారే తమ



తమ ఇండ్లకు వెళ్లి వెళ్ళినట్లు మతం వివరించారు ఈ నెల 11న మహిళ అదృశం అని పోలీస్ స్టేషన్ కేసు నమోదు కాగా మృతురాలు కూతుళ్ళు మదన పైనే అనుమానం వ్యక్తం చేయడంతో పోలీసులు ఇంట్రాగేషన్ చేయగా తానే హత్య చేసినట్లు ఒప్పుకున్నాడు.సంఘటన స్థలానికి చేరుకున్న స్థానిక ఎస్సై గుగులోత్ సూరజ్ నేతృత్వంలో పోలీస్ సిబ్బంది వైద్యాధికారితో సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు. మదన్ని అదుపులో తీసుకున్న పోలీసులు సహకరించిన మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు ఎస్సై తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

– ఏఐవైఎఫ్ పాలేరు నియోజకవర్గ కార్యదర్శి మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి పిలుపు



ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :

ఈనెల 19 20 తేదీలలో మధిరలో జరగనున్న జిల్లా మహాసభలను సిపిఐ శ్రేణులు జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ పాలేరు నియోజకవర్గ కార్య దర్శి మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం ఏదిలాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఎదులాపురం డివిజన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యతిరేకిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఈ సభ సాక్షిగా శంఖారావం పూరించబోతు న్నట్లు తెలిపారు. ఎంతో ప్రతి ష్టాత్మకత కలిగి ఉన్నదని, కామ్రేడ్స్ ఎర్ర చొక్కా మహి ళలు ఎర్ర చీరను ధరించి హాజరుకావాలని విజ్ఞప్తి చే శారు. దీనికి రాష్ట్ర జాతీయ నాయకులు హాజరై రాజకీయాలపై విశ్లేషణ తో కూడిన ప్రసంగాలు ఇవ్వనున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ ఖమ్మం జిల్లా అధ్య క్షుడు ఉసికల రవి , సిపిఐ మండల సమితి సభ్యులు దండి రంగారావు వెన్నం భాస్కర్ మామిడి శంకర్ రెడ్డి, డివిజన్ నాయకులు దొంతగాని వెంకన్న , ఏర్పుల లింగయ్య ,మామిడాల కిరణ్ ,ఘనపరపు వీరన్న ,బొడ్డు ఉపేందర్ ,బద్దల రాంబాబు, వెన్నం రిషి పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన లింగాల......

చింతకాని సూర్య మేజర్ న్యూస్:



మండల పరిధిలోని చిన్నమండవ గ్రామ మాజీ ఉపసర్పంచ్ పర్సగాని వీరబాబు నివాసంలో జరిగిన శుభకార్యానికి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ మధిర నియోజకవర్గం అధ్యక్షులు లింగాల కమల్ రాజు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు హాజరయ్యారు. శుభకార్యం లో పాల్గొని చిన్నారులను ఆశీర్వది ంచారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పెం ట్యాల పుల్లయ్య కార్యదర్శి బొడ్డు వెంకట రామారావు మాజీ వైస్ ఎంపీపీ గురజాల హనుమంతరావు రైతు నాయకులు మంకెన రమేష్ లాయర్ లక్ష్మీనారాయణ అళ్ల పానకాల పర్సగాని కొండలరావు తదితర పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరైనారు.

# గ్రామపంచాయతీ మల్టీపర్పస్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

**– అధ్యక్షులుగా షేక్ బషీర్ ఉపాధ్యక్షులుగా వనపర్తి జగదీష్ ఏకగ్రీవం ఎన్నిక**

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

తిరుమలాయపాలెం మండల గ్రామపంచాయతీ మల్టీ పర్పస్ అసోసియేషన్ నూతన కమిటీని ఆదివారం మండల కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు మండలంలోని 40 గ్రామపంచాయతీల సిబ్బంది సమావేశమై నూతన అధ్యక్షుడు ఉపాధ్యక్షుల్ని కార్యదర్శిని. సలహాదారున్ని కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షుడుగా కాకరవాయి ఎస్.కె బషీర్ ని ఉపాధ్యక్షులు గా దమ్మాయి గూడెం వనపర్తి జగదీష్ తిప్పారెడ్డిగూడెం పోలెపొంగు శ్రీను కార్యదర్శిగా పిండిప్రోలు మీగడ సైదులు సలహాదారుడిగా కొక్కిరేణి ఎస్.కె పాషా కార్యవర్గ సభ్యులుగా మాచర్ల శీను భాషబోయిన వెంకటేశ్వర్లు సిహెచ్ఎల్లయ్య జి ఉప్పలయ్య ధరావత్ జి సురేష్ మోహన్ కొమ్ము రవి



వీరన్న సంగయ్య తావూరి అనంతరావు భాగ్యలక్ష్మి డి సుధాకర్ నీ మొత్తం మండల గ్రామ పంచాయతీ సిబ్బంది 140 మంది కలిసి ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు ఎన్నికైన ఎస్ కే బషీర్ ఉపాధ్యక్షులు వనపర్తి జగదీష్ మాట్లాడుతూ గ్రామపంచాయతీలో పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్ల హక్కుల సాధనకై తాము శక్తివంచ లేకుండా కృషిచేసి పని చేస్తామని వారు తెలిపారు

# సింగరేణి మండలం కారేపల్లి క్రాస్ రోడ్డులో ఘనంగా బోనాల వేడుక

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**





సింగరేణి(కారేపల్లి జూలై 13 )సింగరేణి మండల పరిధిలోని, రామలింగాపురం(కారేపల్లి క్రాస్ రోడ్డు)లో ఆదివారం ఆషాఢమాస బోనాల వేడుకను గ్రామస్తుల తో కలిసి ఘనంగా నిర్వహించారు.ఉదయం గ్రామంలోని గ్రామదేవత (ఎర్రమ్మ తల్లి)కు మహిళలు నీళ్లు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం యువతులు, మహిళలు బోనాలు తలపై ఎత్తుకొని గ్రామంలోనీ వీధుల నుండి ఊరేగింపుగా బయలుదేరారు. మేళతా ళాలు,డప్పు నృత్యాలు మధ్య మహిళలు పెద్ద ఎత్తున బోనాలతో గ్రామంలో తిరిగి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి పూజలు నిర్వహించారు.నిర్వాహణ కమిటీ ఆధ్వర్యంలో ఎర్రమ్మ తల్లి దేవాలయానికి రంగులు వేపించి విద్యుత్ దీపాలతో అలంకరించారు .బోనాల వేడుకల్లో దేవతామూర్తుల వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ సందర్భంగా కారేపల్లి క్రాస్ రోడ్ గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమంలో గ్రామస్తులంతా కులమతాలకతీతంగా గ్రామ నడిబొడ్డులో గల ఎర్రమ్మ తల్లి దేవాలయం వద్దకు చేరుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

# సీనియర్ ఎలక్ట్రీషియన్ రాధాకృష్ణకుఅండగా ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ యూనియన్..

**– రాష్ట్ర అధ్యక్షులు జడల అంజయ్య ఆదేశాలతో జిల్లా అధ్యక్షులు బాలరాజు నేతృత్వంలో ? 30 వేల ఆర్థిక సహాయం.**

**– జిల్లా సెక్రటరీ, నగర అధ్యక్షులు హసీమ్ కృషికి రాష్ట్ర, జిల్లా కమిటీ అభినందనలు...**

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

ఖమ్మం నగర ప్రైవేట్ ఎలక్ట్రిషన్ యూనియన్ ఆధ్వర్యంలో దివ్యాంగుడు సీనియర్ ఎలక్ట్రీషియన్ రాధాకృష్ణకు ఆ యూనియన్ అండగా నిలిచిం ది.. మధుమేహ వ్యాధితో బాధపడుతూ... తన కుడి కాలును కోల్పోయి.. దివ్యాంగుడిగా ఇంటికే పరిమితమైన రాధాకృష్ణకు మేమున్నామంటూ యూనియన్ సభ్యులు, రాష్ట్ర, అధ్యక్షులు జడల అంజయ్య ఆదేశాలమేరకు, జిల్లా అధ్యక్షులు దార్నాసి బాలరాజు నేతృత్వంలో జిల్లా సెక్రటరీ, నగర అధ్యక్షులు షేక్ హాసిమ్ షరీఫ్ కృషితో యూనియన్ కుటుంబం తమ బాధ్యతగా భావించి తన వృత్తి సోదరుడు బాధను తమ కష్టంగా అనువయించుకుని ఆత్మీయ పలకరింపుతో పలకరిం చారు. తన వైద్య, ఇతర ఖర్చుల నిమిత్తం యూనియన్ సభ్యుల వద్దనుంచి సేకరించిన ?30 వేల రూపాయలను అందజేసి యూనియన్ తమ ఔదార్యాన్ని చాటుకుంది. యూనియన్ నేతలు, సభ్యులు రాధాకృష్ణను తమ తోబుట్టువుల వలె భావించి వారి నివాసానికి వెళ్లి పౌష్టికాహారానికి చెందిన డ్రై ఫ్రూట్స్ లను అందజేసి మేమున్నాం...దిగులు పడబడవద్దని



మానసిక ధైర్యాన్ని కల్పించారు..జిల్లా సెక్రటరీ, నగర అధ్యక్షులు ఎస్ కె. హసిమ్ షరీఫ్. అంబేద్కర్ వాది జిల్లా అధ్యక్షులు కొప్పుల రామారావు, ఖమ్మం నగర సీనియర్ ఎలక్ట్రీషియన్ బండారు నరసింహారావు, షకీల్. హైమద్. ప్రభువు తదితరులు పాల్గొన్నారు.

# జియో టవర్ వ్యతిరేకిస్తున్న ఖమ్మం రూరల్ పెద్దతండా- సాయిప్రభత్ నగర్ -1,2 కాలనీవాసులు ...



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

ఖమ్మం రూరల్పెద్దతండా పరిధి లో సాయి ప్రభాత్ నగర్ 1మెయిన్ రోడ్ ప్రక్కన ఉన్న ఇంటి పైభాగాన జియో సెల్ టవర్ నిర్మాన పనులు జరుగుతున్నవి జియో టవర్ ప్రారంభమైతే, టవర్ నుండి ఒకటి–రెండు కిలోమీటర్ల పరిధి వరకు రేడియేషన్ ఉంట ుంది. రేడియేషన్ వల్ల వృద్ధులకు, చిన్న పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు అనేక రకాల వ్యాధులు వస్తాయి కావున సాయిప్రభాత్ నగర్ 1,2 లో నివాస ముంటున్న అందరం కలసి జియోటవర్ నిర్మిస్తున్న యాజమాన్యాన్ని కలిసి పనులు ఆపమని కోరుదాము వినక పోతే సంబంధిత పై అధికా రులకు కలిసి కట్టుగా అందరం కాలనీవాసులు ఫిర్యాదు చేసి పనులు మొదలు పెట్టకుండా చూడాలని అధికారులకు విన్నపం తెలియజేయాలి . కాళివాసులు అందరూ కలిసి సెల్ టవర్ నిర్మించకుండా తీర్మానం చేసుకున్నారా ఆపాలని తీర్మానం చేశారు.

# బాజుమల్లయ్యగూడెంలో విద్యార్థి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం..

**–40 సంవత్సరాల క్రితం చదువుకున్న విద్యార్థులు విద్యార్థుల ఆనందోత్స.. అప్పటి ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు..**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి (కారేపల్లి జూలై 13)సింగరేణి మండల పరిధిలోని బాజుమ ళ్ళాయి గూడెం గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ 40 వ వార్షికోత్సవం ఆదివారం హైస్కూల్ ఇన్ ఛార్జీ ప్రధానోపాధ్యాయులు సీత్యా నాయక్ అధ్యక్షతన జరిగింది.40 సంవత్సరాల క్రితం చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు ఆత్మీయ సమ్మెలను సుహృద్భావ వాతావరణంలో జరిగింది. 40 ఏళ్ల క్రితం మారుమూల ప్రాంతంలో రవాణా సౌకర్యం లేని సాధారణ పల్లెలో పూర్తిగా వ్యవసాయ ఆధారిత కుటుంబాలు.. దూర ప్రాంతాలకు పిల్లలను విద్యాభ్యాసం కోసం పంపలేక.. సతమతం అవుతున్న వేళ కేతినేని వెంకటప్పయ్య సలహా మేరకు బసవ లక్ష్మీ నారాయణ,మాలోత్ తావిర్యా తదితర పెద్దలు ముందు చూపుతో అష్ట కష్టాలు మధ్య ప్రభుత్వంతో అధికారిక ప్రక్రియ నిర్వహించారని సమావేశంలో పాల్గొన్న వక్తలు తెలిపారు.బస్వా లక్ష్మీ నారాయణ,ప్రధానోపాధ్యాయుడు సార్ కీలక పాత్ర పోషించారని రిటైర్డ్ ఉపాధ్యాయులు ఉపేందర్ రెడ్డి పేర్కొన్నారు.సభ అధ్యక్షత వహించిన హైస్కూల్ ఇన్ ఛార్జీ సీత్యా నాయక్ మాట్లాడుతూ.. గురు శిష్యుల బంధం గురించి వివరించారు.మరో టీచర్ సత్యనారాయణ మాట్లాడుతూ గత పరిస్థితికి,ప్రస్తుత పరిస్థితికి చాలా తేడా ఉందని పేర్కొన్నారు.క్రమశిక్షణ నేర్పినందునే తాము వివిధ రంగాల్లో కీలక స్థాయికి చేరుకున్నట్లు తెలిపారు. పూర్వ విద్యార్థులు మెరుగు సత్య నారాయణ, కేతినేని మాధవ రావు,కల్లోజి సైదులు,



తుళ్ళూరు పురుషోత్తం తదితరులు ఉపాధ్యాయులతో తమ అనుబంధాన్ని షేర్ చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు గుర్నాధం, సీనియర్ జర్నలిస్టు బి.సురేష్ బాబు, వ్యాపార వేత్త చౌదరి వెంకటయ్య,డాక్టర్ సిలి వేరు రమేష్,కొలిశెట్టి శ్రీనివాస్ రావు, దుర్భాకుల శేఖర్,సీనియర్ విద్యార్థినులు రాణి, మంగ,పద్మ,చిట్టెమ్మ,పూర్ణ, అప్పమ్మ, రిటైర్డ్ ఉపాధ్యాయులు మలిశెట్టి వీరన్న,పెంటయ్య తదితరులు పాల్గొన్నారు. గురు శిష్యుల బంధం తెలిపే గీతాలను ఆలపించారు. తమకు విద్యా బుద్ధులు,క్రమశిక్షణ నేర్పి..సమాజంలో కీలక స్థానాలకు చేరుకునేలా తీర్చి దిద్దిన గురువులకు ఆత్మీయ సన్మానం చేశారు. స్కూల్ 40వ వార్షికోత్సవం సందర్భంగా కేక్ కట్ చేశారు. తొలుత 1986..10వ తరగతి బ్యాచ్ విద్యార్థుల్లో మరణించిన ఇద్దరు విద్యార్థులు పాయం కృష్ణయ్య, కొలిశెట్టి నారాయణ స్మృతికి సంతాపం తెలిపారు.

# త్వరలోనే పెన్షనర్ల బకాయిలు చెల్లింపు

**–రాష్ట్ర వ్యవసాయ,చేనేత సహకార శాఖ మంత్రి మంత్రి తుమ్మల**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



మార్చి 2024 నుండి ఉద్యోగవిరమణ చేసిన పెన్షనర్లకు రాష్ట్ర ప్రభుత్వం చేయాల్సిన చెల్లింపుల ప్రక్రియ ప్రారంభమైనదని, త్వరలోనే పెన్షనర్లకు ప్రభుత్వ చెల్లింపుల సమస్య పరిష్కారమౌతుందని మంత్రి తుమ్మలనాగేశ్వరరావు భరోసా ఇచ్చారు.రాష్ట్ర వ్యాపితంగా2024 నుండి ఉద్యోగ విరమణ చేస్తున్న పెన్షనర్ల బకాయిల గురించి ఆదివారం నాడు ఎస్టీపిఏటి జిల్లా కమిటీ మంత్రి తుమ్మల నాగేశ్వరావు కు విజ్ఞాపన అందించగా మంత్రి స్పందించి, ఇది రాష్ట్ర వ్యాపిత సమస్య అని,పెన్షనర్ల సమస్య పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత క్రమంలో పరిష్కారానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. మంత్రి తుమ్మల నాగేశ్వరావు ను కలసిన వారిలో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం (ఎస్టీపిఏటి) ఖమ్మం జిల్లా యూనిట్ అధ్యక్షులు పరిశపుల్లయ్య, ప్రధాన కార్యదర్శి రాయలరవికుమార్ నేతృత్వంలో వీరభద్రరావు, మేరిఏసుపాదం, రహిముద్దీన్, నారాయణ, ప్రసాదరావు, నాగరాజు, నాగప్రసాద్, హమీద్, భాస్కరాచారి,కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

# ఖమ్మం జిల్లా 'క్రెడాయ్' అసోసియేషన్ అధ్యక్షులుగా బండి కిషోర్ ఏకగ్రీవం

## –శుభాకాంక్షలు తెలిపిన లోడిగ వెంకన్న

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)**



ఖమ్మం జిల్లా క్రెడాయ్ కాన్ఫడరేసన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా క్రేడాయ్ అద్యక్షులు గా ఏకగ్రీవంగా ఎన్నికై హ్యాట్రిక్ సాధించిన బండి జయకిషోర్ ను ఎన్నుకున్నారు.ఈ నేపథ్యంలో శనివారం రాత్రి హోటల్ యస్ పార్క్ నందు సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం అనంతరం రాష్ట్ర కమిటీ తో పాటు జిల్లా కమిటీ ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కమిటి సభ్యులతో ప్రమాణస్వీకారం ఘనంగా నిర్వహించారు.ఇందులో బాగంగా ఖమ్మం పట్టణప్రముఖులు ,బ్యాంకు ఉన్నతా అధికాలు,బిల్డర్ లు బండి కిషోర్ ని ఘనంగా సన్మానం చేసి ప్రశంసించారు.లిన్యాయశాస్త్రం లో పట్టభద్రుడైన కిషోర్ గడిచిన ఇరువైఐదు సంవత్సరాలుగా నిర్మాణరంగంలో సేవలు అందిస్తున్నారు. నాణ్యమైన కనస్ట్రక్షన్ తో పాటు విలువలతో కూడిన వ్యాపారం చేయాలని నిర్మాణ రంగంలో ఎంతో మార్పు కు శ్రీకారం చుట్టిన బండి కిషోర్ బిల్డర్స్ సమస్యలను పరిష్కరిస్తూ ఈ రంగంతో అనుబందంగా ఉన్న వృత్తులను, వ్యాపార్నులను,కార్మికరంగాన్ని ప్రోత్సాహిస్తు రాష్ట్రం లోనే ఖమ్మం జిల్లా క్రెడాయ్ ని ఉన్నత శిఖరాలకు తీసుకుని వెళ్ళడంలో బండి కిషోర్ పాత్ర ప్రశంసనీయమని కొనియాడారు. ఖమ్మంలో ప్రాపర్టీ షోలు నిర్వహించి నిర్మాణరంగానికి ఒక వన్నేతీసుకొని వచ్చి ఖమ్మం పట్టణం ఖ్యాతి తెలంగాణ రాష్ట్రానికి చూపించి మహనీయుల మన్ననలు పొందిన బండి కిషోర్ పదిమందికి ఆదర్శంగా నిలిచారు.అంతేకాదు ఇంటి వ్యవహారంతో పాటు వ్యాపారం చేయడం ముఖ్యం కాదు మానవసేవే మాధవ సేవ నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి సమాజసేవలో మేము సైతం ముందు ఉంటామని ఇటీవల నిరూపించారు. మున్నేరు వరదల్లో ఖమ్మం పట్టణం తల్లడిలినప్పుడు తక్షణమే స్పందించి మొట్టమొదటి గా అసోసియేషన్ తమ వంతు సహాయంగా నీరు,ఆహారం, దుస్తులు, వస్తువులు, వంటసామగ్రి ప్రతీఒక్కరి బాదిత కుటుం బానికి అందజేసి తమ దాతృత్వాన్ని చాటుకొని జిల్లా మంత్రులు,ఉన్నత అధికారుల మన్ననలు ,ప్రశంసలు అందుకొంది ఖమ్మం జిల్లాక్రెడాయ్ ని అందరికీ తెలిసిందే.దీనిలో భాగంగా నే బండి కిషోర్ సేవలను పరిగణనలోకి తీసుకుని తిరిగి మూడవసారి అద్యక్షులు గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ప్రధాన కార్యదర్శి గా చెరుమిల్లి.వెంకటేశ్వర రావు,కోశాధికారి గా వేములపల్లి.నగేష్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ గా పల్లెర్ల రమేష్, రాష్ట్ర యూత్ సెక్రటరీ గా కొదుమూరి ఉమేష్ మరియు జిల్లా కమిటీ ని ఎన్నుకొన్నారు. ఖమ్మం పట్టణ ప్రముఖ ఇంజనీర్, వ్యాల్యువర్ బోళ్ళ.ప్రభాకర్ రెడ్డి ఎల్ ఐ సి ఛీఫ్ లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ లోడిగ వెంకన్నయాదవ్ బండి కిషోర్ ను కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.శాలువాతో ఘనంగా సన్మానం చేసి మున్ముందు ఉన్నతమైన శిఖరాలకు వెళ్ళ్లని కోరారు..ఈ కార్యక్రమం మొత్తాన్ని ఆర్యా వైశ్య సంఘము ప్రముఖులు కొప్పునరేష్ జిల్లా కమిటీ ని ప్రమాణస్వీకారం చేయించారు.

# ఉన్నత లక్ష్యంతో యువ వికాసం

## –పాఠశాల నుండి విద్యార్థులు విద్యా నైపుణ్యాలు పెంచాలి

## –ముఖ్యఅతిథి డాక్టర్ కాపామురళీకృష్ణ

**వైరాసూర్యమేజర్ న్యూస్:**




వైరా న్యూ లిటిల్ ఫ్లవర్ స్కూల్ నందు ట్రైన్ ది ట్రైనర్స్ వర్క్ షాప్ నిర్వహించారు లయన్స్ ఇంటర్నేషనల్ 320 ఈ డిస్టిక్ గవర్నర్ లయన్ రేపాల మదన్మోహన్ ఉన్నత లక్ష్యంతో యువ వికాస కార్యక్రమం లో భాగంగా లక్ష మంది విద్యార్థులను కలిసి వారి అవగాహన కల్పించాలని ఉద్దేశంతో నూతన లయని స్టిక్ ఇయర్లో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ట్రైనర్స్ వర్క్ షాప్ ను కార్యక్రమం ముఖ్య అతిథి ఫాస్ట్ జిల్లా గవర్నర్ డిస్టిక్ మోనిటరీ యూత్ ఫోర్స్ లీడ్ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ కాప మురళీకృష్ణ సహకారంతో వైరా లయన్స్ క్లబ్ వైరా గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో యువ వికాసం కార్యక్రమం ఆదివారం చేపట్టారు ఈ సందర్భంగా ముఖ్య అతిథి కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ పాఠశాల నుండే విద్యార్థులు విద్య నైపుణ్యాలను పెంచాలని ఉద్దేశంతో లక్ష మంది విద్యార్థులను కలిసి వారికి అవగాహన కల్పించాలని యు వ వికాస కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు ఇది యువతకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని సమాజంలో అనేక చెడు వ్యసనాలకు తప్పు దోవబడుతున్న అ విద్యార్థులకు భవిష్యత్తుపై ఒక అవగాహన పెంచే విధంగా ఈ వర్క్ షాప్ మోటివేషన్ ద్వారా ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు ఈ వర్క్ షాప్ లో మోటివేషన్ స్పీకర్లు మారోజు రమేష్ నండూరి సుబ్బారావు ను నీ సుదర్శన్ మాట్లాడుతూ యువత వారి భవిష్యత్తు ఎలా తీర్చిదిద్దుకోవాలో చెడు అలవాట్లకు లోను కాకుండా లక్ష్యంతో ఎలా ముందుకెళ్లాలని విషయంలో వర్క్ షాప్ లో ట్రైనర్స్ కు శిక్షణ ఇచ్చారు జిల్లా యూత్ ఎక్సేంజ్ క్యాంపు ఎంపవర్మెంట్ జిల్లా కోఆర్డినేటర్ ఎర్ర మాడ శ్రీనివాస మాట్లాడుతూ ట్రైనర్స్ ప్రతి జూనియర్ కళాశాల ప్రభుత్వ కళాశాల ఎస్సీ హాస్టల్స్ బీసీ హాస్టల్స్ లో ఉన్న విద్యార్థిని విద్యార్థులకు యువ వికాసం మీద మోటివేషన్ క్లాసులు శిక్షణ తీసుకున్న ట్రైనర్స్ పిల్లలకు భవిష్యత్తు మీద ప్రస్తుత సమాజంలో అనేక రుగ్మతలకు పక్కదారి పడుతున్న యువతకు యువ వికాసం ద్వారా శిక్షణ అందించి వారిని మోటివేట్ చేయాలని సూచించారు ఈ యువ వికాస్ కార్యక్రమంలో గెస్ట్ ఆఫ్ ఎక్సలెన్సుగా ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్లు దారా కృష్ణారావు సిహెచ్ వి శివప్రసాద్ మాట్లాడుతూ ఈ సంవత్సరం గవర్నర్ మదన్ మోహన్ రేపాల తీసుకున్న ఒక మంచి కార్యక్రమం అని యువత మోటివేషన్ కు ఇటువంటి కార్యక్రమాలు సత్ఫలితాలు ఇస్తాయని అన్నారు ఈ కార్యక్రమంలో రీజియన్ చైర్ పర్సన్స్ చలువాది నగేష్ సాతులూరి సత్యనారాయణ జిల్లా క్రియో క్యాబినెట్ విజన్ కేర్ కోఆర్డినేటర్ ఉంద్రు శామ్ బాబు జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు జిల్లా జి ఈ టి కోఆర్డినేటర్ మందపాటి ప్రభాకర్ రెడ్డి రీజియన్ సెక్రటరీ జిల్లా ఎడిటోరియల్ బోర్డు అసోసియేటెడ్ ఎడిటర్ పెనుగొండ ఉపేంద్రరావు జోన్ చైర్మన్ లు చింతోజు నాగేశ్వరావు పెనుగొండ రమేష్ బెల్లంకొండ శ్రీనివాసరావు పల్లె వెంకటేశ్వర్లు దోబగుంట్ల దుర్గారావు కురిచేటి శ్రీనివాసరావు జిల్లా కమిటీ సభ్యులు వెలిడి జగన్ మోహన్ రావు జంగా సత్యనారాయణ న్యూ లిటిల్ ఫ్లవర్ స్కూల్ డైరెక్టర్ డాక్టర్ భూమేష్ వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఏడు నూత ల బుచ్చి రామారావు సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు కోశాధికారి గద్దె నీరజ గ్రేట్ విజన్ క్లబ్ కోశాధికారి ఉయ్యూరి రామకృష్ణ ఎల్ సి ఐ ఎఫ్ కోఆర్డినేటర్ చింతలపూడి వెంకటేశ్వరరపాల్గొన్నా పి ఆర్ ఓ పులికృష్ణార్జునరావు తదితరులు పాల్గొన్నారు

# చిన్నారిని నందిని ఓణీల వేడుకలో ఆశీర్వదించిన ఇమ్మడి తిరుపతిరావు.. వీర ప్రతాప్..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి జూలై 13)సింగరేణి గ్రామానికి చెందిన గుండెబోయిన బాలకృష్ణ ,త్రివేణి దంపతుల కుమార్తె శ్రీ వైయస్సార్ ఫంక్షన్ హాల్లో లో"నందిని"ఓణీల ఫంక్షన్కి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఇమ్మడి తిరుపతిరావుతో పాటు స్థానిక నాయకులు మేదరి టోనీ(వీర ప్రతాప)తాజుద్దీన్,మల్లెల నాగేశ్వర రావు,తోగర శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి పర్యటన..

**ఖమ్మం రూరల్ సూర్య మెజర్ న్యూస్ :**



ఏదులాపురం మున్సిపాలిటీలోని నాయుడుపేట కీ చెందిన భాశెట్టి రాంబాబు ఇటీవల పెరలాసిస్ తో హాస్పిటల్లో చికత్స తీసుకొని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న వారిని పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి పరామర్శించినరు. ఈ కార్యక్రమం లో ఖమ్మం రూరల్ మండలం బి. ఆర్. ఎస్ పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్ ,మాజీ జెడ్పిటీసీ యండపల్లి వరప్రసాద్ , బానోత్ కృష్ణ , బానోత్ వీరన్న , బానోత్ మోహన్ , ముత్యం కృష్ణ రావు , అక్కినేపల్లి వెంకన్న , నాశబోయిన కనకయ్య, వెంపటి ఉపేందర్, మేడెబోయిన నాగయ్య, చీరాల వీరబాద్రం ,బండి సతీష్ ,నరపాటి రమేష్, ఏపూరి తరుణ్, అకిటి వరుణ్,కందాళ సోషల్ మీడియా అధ్యక్షులు ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# దశదిన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సండ్ర

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ 13 :**



పురపాలకం లోని ఖాన్ ఖాన్ పేట ఏరియా కు చెందిన స్వర్గీయ మోదుగు శశిధర్ (సాఫ్ట్ వేర్ ఇంజనీర్) గత 13 సంవత్సరాలుగా అమెరికాలో ఉద్యోగం చేస్తూ ఇటీవల అనారోగ్య కారణంతో అకాల మృతి చెందిన విషయము పాఠకులకు విదితమే అందులో భాగంగా ఆదివారం సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య వారి నివాస గృహానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులు అందరికీ పేరు పేరునా సంతాపం తెలిపి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు డాక్టర్ లక్కినేని రఘు, బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు ప్రతాప్ ల్యాబ్ అధినేత పెడకంటి రామకృష్ణ, బి అర్ ఎస్ నాయకులు మేకల కృష్ణ, మాజీ ఎంపీపీ సభ్యులు జొన్నలగడ్డ గోపాలస్వామి, పోట్రు కిరణ్, కొరకొప్పు ప్రసాద్ , కాటేపల్లి రజనీకాంత్, అజ్మీర జమలయ్య, కొటికలపూడి కళ్యాణ్ కిషోర్ , కట్టా అర్లప్ప, నల్లగట్ల కోటేశ్వరరావు, భానోత్ కృష్ణ, ఏనుగుల అంజి, ఇర్ఫాన్ , నాయకులు కొత్తపల్లి వెంకటేశ్వర్లు, యంగల వెంకటేశ్వర్లు, ఖమ్మంపాటీ వెంకటేశ్వర్లు, పాలడుగు శంకరరావు, మౌర్య, బొక్కా వెంకటేశ్వర్లు, ఖమ్మంపాటి వెంకటేశ్వర్లు, నల్లగట్ల వేణు, ఖమ్మంపాటీ బాబురావు, తెల్లూరి భాస్కర్ రావు, ఏసు, దేవదాసు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గుర్జుమైసమ్మకు బోనాలు.......

**చింతకాని సూర్య మేజర్ న్యూస్:**



మండల పరిధిలోని నేరడ గ్రామంలో ఆషాడ మాసంలో ఆనవాయితీగా గత ఐదు సంవత్సరాల కాలంగా గుర్జుమైసమ్మ తల్లి బోనాలు కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆనవాయితీ ప్రకారం గ్రామంలో మహిళలు బోనాలతో పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మొక్కలు చెల్లించుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉప సర్పంచ్ దూసరి గోపాలరావు మట్టా రవి షేక్ దస్తగిరి బండి నాగేష్ మట్టా నరేష్ పగిళ్లపల్లి శంకర్ పగిళ్లపల్లి ఉప్పల్ పగిళ్లపల్లి కోటి సాయి గన్నారపు అప్పారావు షేక్ మదర్ తదితరులు పాల్గొన్నారు

# నాటుకోళ్ళ దొంగతనానికి ప్రయత్నించి సీసీ కెమెరాకు చిక్కిన కేటుగాడు

**-అలారం మొగడంతో పరుగు తీసిన యువకుడు**

**-పోలీసులకు ఫిర్యాదు చేసిన కోళ్ల ఫాం యజమాని**

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)-**

జూలూరుపాడు గ్రామం సాయిబాబా ఆలయ సమీపంలోని నాటు కోళ్ల ఫాం లొ శనివారం ఓ గుర్తు తెలియని యువకుడు నాటు కోళ్లను దొంగిలించడానికి ప్రయత్నించాడు.కోళ్ల షెడ్డు కు అమర్చిన ఇనుప జాలిని తొలగించి షెడ్డు లోపలకు ప్రవేశించి కోళ్ల ను ఎత్తుకెళ్లేందుకు ప్రయత్నించాడు. గుర్తుతెలియని యువకుడు లోపలికి ప్రవేశించడంతో రక్షణ కొరకు షెడ్డులో ఏర్పాటు చేసిన అలారం సౌండ్ మ్రోగడంతో ఒక్కసారిగా ఉలిక్కిపడి కాళ్లకు పని చెబుతూ పలాయనం చిత్తగించాడు. కోళ్ల షెడ్డు లోపల అమర్చిన సిసి కెమెరాల్లో యువకుడు లోపలకు ప్రవేశించి, పరారైనా దృశ్యాలు నిక్షిప్తమయ్యాయి. ఇటీవల మండలంలో కోళ్ల ఫాం షెడ్లల్లో పెంచుకుంటున్న నాటు కోళ్ల దొంగతనాలు తీవ్రమైయ్యాయి. ప్రజలు నాటుకోళ్ళ మాంసం తినేందుకు ప్రజలు ఆసక్తి కనబరుస్తుండటంతో, దేశవాళి కోళ్లకు డిమాండ్ పెరిగింది. నాటుకోళ్ల ధరలు అధికంగా పలుకుతుండటంతో నాటుకోళ్ళను దొంగతనం చేసి సులభంగా డబ్బులు సంపాదించేందుకు కోళ్ల దొంగతనాన్ని మార్గంగా



కొందరు కేటుగాళ్ళు ఎన్నుకున్నారు. స్వయం ఉపాధి కోసం అనంతారం గ్రామ సమీపంలోని కోళ్ళ ఫారంలో ఖరీదైన కోడి పుంజులను దొంగలు ఎత్తుకు వెళ్ళారు.ఫారం నిర్వాహకుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.ఆ సంఘటన మరువకముందే జూలూరుపాడులొ 12 వ తేదీన గుర్తుతెలియని యువకుడు నాటు కోళ్ల దొంగతనానికి ప్రయత్నించాడు. జూలూరుపాడు కోళ్ల ఫారంలో దొంగతనానికి ప్రయత్నించిన ఘటన పై కోళ్ల ఫారం యజమాని పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# రామయ్య సేవలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు....

**భద్రాచలం టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-**



భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని కుటుంబ సమేతంగా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదివారం దర్శించుకున్నారు ముందుగా ఆలయం చేరుకున్న వారికి ఆలయ మర్యాదలతో ఆలయ అధికారులు స్వాగతం పలికారు. బలిపీఠం వద్ద నమస్కరించి గర్భగుడిలో శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం లక్ష్మీ తాయారు అమ్మ వారి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు రోహిత్ రాజు దంపతులను వేద ఆశీర్వచనం చేశారు. అర్చకులు తీర్థప్రసాదాలు ఇచ్చి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం సిఐ, ఎస్ఐ, ట్రాఫిక్ ఎస్ఐ లు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఇండ్ల స్థలాల హామీ ఎప్పుడు నెరవేరుస్తారు...

**-జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్**

**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)-**

జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీకి కట్టుబడి వెంటనే నెరవేర్చాలని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో జరిగిన అసెంబ్లీ సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర కూడా కీలకంగా కొనసాగిందని గుర్తు చేశారు,కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు రాష్ట్రంలో అధికారంలోకి వస్తే జర్నలిస్టులకు ఇంటి స్థలాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి సంవత్సరంన్నర గడిచినా ఇంతవరకూ ఆఊసే ఎత్తడం లేదని,ఇది సరైన పద్ధతి కాదని మండిపడ్డారు. ప్రభుత్వానికీ ప్రజలకూ మధ్య వారిధిగా పని చేస్తూ వృత్తి పరంగా అనేక ఒడి దుడుకులు ఎదుర్కొంటున్న విలేఖరులు జీత,భత్యాలు లేక కుటుంబాలకు విద్యా,వైద్యం అందించలేక ఆర్థికంగా చితికి పోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల




లోపు జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వకపోతే వాళ్ళ సత్తా చూపి ప్రభుత్వానికి బుద్ధి చెబుతున్నారన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి ఇండ్ల స్థలాలు,ఇంటి నిర్మాణానికి రూ 5 లక్షలు మంజూరు చేయాలని, లేనిపక్షంలో తమ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి పిలుపునిస్తామని హెచ్చరించారు. కొత్తగూడెం పట్టణంలో గతంలో జర్నలిస్టులకు కేటాయించిన ఇంటి స్థలాలను వారికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చెనిగరపు నిరంజన్ కుమార్, అల్లకొండ శరత్, వినయ్, పూణెం మురళి, కిట్టు తదితరులు పాల్గొన్నారు.

# వీరనారాయణ పదవీ విరమణ షష్టిపూర్తి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కూనంనేని



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)-**

కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు చిన్న నాటి మిత్రుడు క్లాస్ మెంట్ మల్లెల వీరనారాయణ కేటీపీఎస్ లో 35 సంవత్సరాల పాటు తన సేవలు అందించి ఆదివారం పదవి విరమణ పొందారు.ఈ సందర్భ ంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై వీరనారాయణ దంపతులకు పదవి విరమణ షష్టిపూర్తి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వీరనారాయణ దంపతులు ఆయురారోగ్యాలు తో సంతోషంగా ఉండాలని ప్రజల కోసం కార్మికుల కోసం సేవ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి అడుసు మిల్లి సాయిబాబు, సిపిఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, ఎస్ కే లాల్ పాషా వివిధ కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే కందాల పరామర్శ

**- ఏదులాపురం మున్సిపాలిటీలో నాయుడుపేట**

**ఖమ్మం రూరల్ సూర్య మెజర్ న్యూస్ :**

ఖమ్మం రూరల్ మండలం లో పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి పర్యటన ఏదులాపురం మున్సిపాలిటీలోని నాయుడుపేట కీ చెందిన టి. డి. పి పార్టీ ఖమ్మం రూరల్ అధ్యక్షులు సానబోయిన శ్రీనివాస్ ఇటీవల రోడ్డుప్రమాదలో మరణించినరు. విషయం తెలుసుకున్న పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ వారి చిత్ర పటానికి పూల మాల వేసి వారి కుటుంబానీ పరామర్శించిన పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి. ఈ కార్యక్రమం లో ఖమ్మం రూరల్ మండలం బి. ఆర్. ఎస్ పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్ ,మాజీ జెడ్పీటీసీ యండపల్లి వరప్రసాద్ , బానోత్ కృష్ణ , బానోత్ వీరన్న , బానోత్ మోహన్ , ముత్యం కృష్ణ రావు , అక్కినేపల్లి వెంకన్న , నాశబోయిన కనకయ్య, వెంపటి ఉపేందర్, మేడెబోయిన నాగయ్య, చీరాల వీరబాద్రం ,బండి సతీష్ ,నరపాటి రమేష్, ఏపూరి తరుణ్, అకిటి వరుణ్,కందాళ సోషల్ మీడియా అధ్యక్షులు ఉదయ్ పాల్గొన్నారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత..



**ఖమ్మం రూరల్ సూర్య మెజర్ న్యూస్ :**

ఖమ్మం రూరల్ మాజీ ఎమ్మెల్సీ ఆలుగుబెల్లి నర్సిరెడ్డి సిఫారసు ద్వారా మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సీపీఎం ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి ఉరడీ సుదర్శన్ రెడ్డి ఆదివారం లబ్ధిదారులకు అందజేశారు.మండలంలోని ఏదులాపురం పంచాయతీ పరిధిలోగల సత్యనారాయణపురం గ్రామానికి చెందిన పెల్లూరి బాలకృష్ణకు మంజూరైన 22,500 రూపాయలు,పస్తం వెంకన్నకు మంజూరైన 17,500 రూపాయలు,పోట్ల కృష్ణయ్యకు మంజూరైన 45 వేల రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడారు.అర్హులైన ప్రతి ఒక్కరూ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు నంద్ర ప్రసాద్,రైతు సంఘం నాయకులు తోట పెద్ద వెంకటరెడ్డి,సీపీఎం నాయకులు నందిగామ కృష్ణ,ఏటుకూరి ప్రసాదరావు,రాయపూడి సాయిబాబా,అర్వపల్లి శ్రీను,పస్తం గోపాల్, వెంకన్న, రేపల్లె వెంకన్న,మారయ్య, శ్రీను,రాంబాబు,రాజేష్,యాదయ్య, గోపి, పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఏదులపురం మున్సిపాలిటీలో బీఆరస్ మాజీ ఎమ్మెల్యే కందాల పరామర్శ

**ఖమ్మం రూరల్ సూర్య మెజర్ న్యూస్ :**



ఖమ్మం రూరల్ మండలంలో పాలేరు మాజీ శాసన సభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి పర్యటన ఏదులాపురం మున్సిపాలిటీలోని పెద్దతండా కీ చెందిన బానోత్ లక్ష్మణ్ (గడ్డ) సిపిఐ కమ్యూనిస్ట్ నాయకులు ఇటీ వల అనారోగ్యం తో అస్వస్థత చెందినరు హాస్పిటల్ లో చికిత్స పొంది దిచ్చర్జ్ ఐనరు విషయం తెలుసుకున్న పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళఉపేందర్ రెడ్డి వారిని వారి కుటుంబ సభ్యులని పరామర్శించినరు . ఈ కార్యక్రమం లో ఖమ్మం రూరల్ మండలం బి. ఆర్. ఎస్ పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్ ,మాజీ జెడ్పీటీసీ యండపల్లి వరప్రసాద్ , బానోత్ కృష్ణ , బానోత్ వీరన్న , బానోత్ మోహన్ , ముత్యం కృష్ణ రావు , అక్కినేపల్లి వెంకన్న , నాశబోయిన కనకయ్య, వెంపటి ఉపేందర్ మేడెబోయిన నాగయ్య, చీరాల వీరబాద్రం ,బండి సతీష్ ,నరపాటి రమేష్, ఏపూరి తరుణ్, అకిటి వరుణ్,కందాళ సోషల్ మీడియా అధ్యక్షులు ఉదయ్ పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
సోమవారం 14, జూలై, 2025

# ప్రాణాలైనా అర్పిస్తాం.. బస్టాండ్‌ను పరిరక్షిస్తాం..

### పెట్రోల్ బంక్ వ్యతిరేక దీక్షలో యువకులు..



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )** బస్టాండ్ పరిరక్షణ కోసం ప్రాణాలను సైతం అర్పించడానికి సిద్ధంగా ఉన్నామని బస్టాండ్ పరిరక్షణ కమిటీ సభ్యులు ఆదివారం తెలిపారు. స్థానిక బస్టాండ్ ఆవరణంలో పెట్రోల్ బంక్ నిర్మాణం చేపడుతున్న నేపథ్యంలో పెట్రోల్ బంక్ నిర్మాణానికి వ్యతిరేకంగా గత 15 రోజుల నుండి బస్టాండ్ ఎదురుగా టెంట్ వేసుకొని పలుకులాల సంఘ నాయకులు, గ్రామ యువకులు, పలు రాజకీయ నాయకులు చేపడుతున్న రిలే నిరాహార దీక్షలో భాగంగా దీక్ష చేపట్టిన బస్టాండ్ పరిరక్షణ కమిటీ సభ్యులు ఆదివారం వారి ఆగ్రహ గళం విప్పారు. గత 15 రోజుల నుండి దీక్షలను చేపట్టి ఎండనక వాననక దీక్షలను కొనసాగిస్తూ పలు రకాల నిరసనలను వ్యక్తం చేస్తూ బస్టాండ్ ఆవరణలో పెట్రోల్ బంక్ నిర్మాణాన్ని విరమించుకోవాలని నినాదాన్ని విడవకుండా గ్రామ ప్రజల శ్రేయస్సు కోసం మండల కేంద్రాన్ని అభివృద్ధి చేసే దిశలో యువకులు బాటలు వేస్తుంటే సంబంధిత అధికారులకు చీమ కుట్టినట్లయినా లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించకపోవడంతో రోజురోజుకీ చిలికి చిలికి గాలి వానగా మారుతున్న తరుణంలో యువకుల ఆగ్రహ ఆవేశాలు కట్టలు తెంచుకుంటూ పెట్రోల్ బంకు నిలుపుదలపై అధికారులు ఎటువంటి నిర్ణయం తీసుకోకపోవడం పట్ల మంగళవారం నుండి ఆమరణ నిరాహార దీక్షలను చేపడతామని బస్టాండ్ పరిరక్షణకు ప్రాణ త్యాగాలకైనా సిద్ధమని కమిటీ యువకులు హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రతి ఒక్కరూ జరుగుతున్న ఉద్యమానికి బాసటగా నిలవాలని కోరుతున్నారు..

# కోట మైసమ్మ కు ఆషాడం బోనాలు సమర్పించిన భక్తులు



ఊరురా గ్రామ దేవతకు పూజలు చేసిన మహిళలు



**జూలూరుపాడు, సూర్య(మేజర్‌న్యూస్)** – మండల వ్యాప్తంగా గ్రామాల్లో ఆదివారం గ్రామ దేవతలకు ఆషాడం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. గ్రామాల్లో ఉన్న కోటమైసమ్మ అమ్మవారి ఆలయాల్లో భక్తులు ఆషాడం మాసం ప్రత్యేక పూజలు చేసారు. ఆదివారం ఉదయం నుంచి గ్రామంలోని విధుల్లో డప్పుల దరువులు, డీజే పాటలతో భక్తులను సన్నధం చేసారు. మహిళలు బోనం ఎత్తుకుని గ్రామదేవత ఆలయానికి వెళ్లి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామ దేవతలు ప్రజలను చల్లగా చూడాలని, పాడి పంటలతో, సుఖ సంతోషాలతో ఉండేలా దీవించాలని భక్తులు కోరుకున్నారు.

# పైడి వారి మనవడు బారసాల విందులో 27 రకాల వంటకాలు..

### విందు లో పాల్గొన్న మంత్రి తుమ్మల. మెచ్చా, తాటి,సండ్ర..

**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )** – ఖమ్మం ఉమ్మడి జిల్లా సీనియర్ రాజకీయ నాయకులు, మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు ముద్దుల మనవడు కొత్తూరు విజయ్ పావని దంపతుల తనయుడు చిరంజీవి దేవాన్ష్ బారసాల నామకరణ వేడుక కార్యక్రమం గంగారం గ్రామంలోని వాసు గార్డెన్స్ లో అత్యంత వైభవంగా ఆదివారం నిర్వహించారు. అతిరథ మహారథుల నడుమ నిర్వహించిన చిరంజీవి దేవాన్ష నామకరణం కార్యక్రమంలో విందును ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. 27 రకాల వంటకాలతో విందులో పాల్గొన్న అతిథులకు అదరహో అనిపించేలా విందును ఏర్పాటు చేసి అతిథుల అభినందనలు అందుకున్నారు.



సూర్య
సోమవారం 14 జూలై 2025

## ద్విచక్ర ప్రమాదంలో ఇద్దరు మహిళలకు తీవ్ర గాయాలు.......

### -తక్షణం స్పందించిన ఎస్సై నాగుల్ మీరా.....





**చింతకాని సూర్య మేజర్ న్యూస్:-**
చింతకాని మండలం పరిధి లోని జగన్నాధపురం సమీపంలో తుమ్మలమ్మ వాగు వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది జరిగింది... ద్విచక్ర వాహనంపై పెనుగంచిప్రోలు దైవదర్శనం చేసుకుని ఖమ్మం వెళుతున్న ఖమ్మానికి చెందిన సుగుణ అనే మహిళ తో పాటు మహిళకు తీవ్ర గాయాలయ్యాయి.సమాచారం అందిన చింతకాని ఎస్ఐ ఎస్.కె నాగుల్ మీరా ఏ ఎస్ఐ లక్ష్మణ్ చౌదరి తక్షణం స్పందించి క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు.

## నేడు చింతకానిలో భట్టి విక్రమార్క పర్యటన......

**-పలు అభివృద్ధి పథకాలకు శంకుస్థాపన....**

**-లబ్ధిదారులకు ఇందిరా మహిళ పట్టాల పంపిణీ......**



**చింతకాని సూర్య మేజర్ న్యూస్:-**
తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి రాష్ట్ర ఆర్థిక విద్యుత్తు ప్రణాళిక శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క నేడు మండలంలో పర్యటించనున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంబటి వెంకటేశ్వ రరావు విలేకరుల సమావేశంలో తెలియజేశారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలో గల గ్రామీణ వికాస్ బ్యాంక్ సమీపంలో ఇందిర మహిళ శక్తి సంబరాలు నిర్వహించి అనంతరంద్వారా మహిళలకు చెక్కులు పంపిణీ, ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ చేయనున్నారు. ఈ కార్యక్రమంలో.... ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు మడిపల్లి భాస్కర్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కన్నెబోయిన గోపి, మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్, కిసాన్ సెల్ అధ్యక్షులు కొప్పుల గోవిందరావు, మండల కాంగ్రెస్ బందెల నాగార్జున, ఓర్స్ వీరభద్రం, జిల్లా కాంగ్రెస్ నాయకులు కిలారు మనోహర్ బాబు, జిల్లా మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలకు తీవ్ర గాయాలు..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి జూలై 13) మండలంలోని రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలు తీవ్ర గాయాలు ఘటన ఆదివారం కారేపల్లి మండలం భాగ్యనగర్ తండా సమీపంలో చోటు చేసుకుంది. వరంగల్ జిల్లా నెక్కొండ కు చెందిన భార్య భర్తలు విష్ణువర్ధన్, సహానలు ఇల్లందు మంచి ఖమ్మం కు మోటార్ సైకిల్ పై వెళ్తున్నారు. భాగ్యనగర్ సమీపంలో మోటార్ సైకిల్ కు కుక్క అడ్డు రావడంతో దాన్ని తప్పించే క్రమంలో రోడ్డుపై పడ్డారు ఇదే సమయంలో వెనక నుండి ట్రాక్టర్ రావడం వారి పైనుండి వెళ్ళింది. దీంతో ఇరువురికి తీవ్ర గాయాలు అయినాయి. వీరిని హుటాహుటిన ఖమ్మం ఆసుపత్రికి తరలించి చికిత్స నిర్వహిస్తున్నారు.

## కోవిద సహృదయ ఫౌండేషన్ చైర్ పర్సన్ డాక్టర్ పి.అనూహ్య రెడ్డి కి ఘన సన్మానం



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
కోవిద సహృదయఫౌండేషన్ యూసఫ్ గూడా కార్యాలయం లో చైర్ పర్సన్ కళాబందు డాక్టర్ పి. అనూహ్య రెడ్డి నీ తెలంగాణ స్టేట్ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య చేతుల మీదుగా ఘనంగా సన్మాన కార్యక్రమం జరిగింది అనూహ్య రెడ్డి చేస్తున్న చేసిన సేవలు రెండు తెలుగు రాష్ట్రాల్లో అనేకులకు సహాయంగా అందాయని, అనూహ్య రెడ్డి తను పేద ప్రజలకు సహాయం చేస్తూ సేవలను వివిధ రూపాల్లో అందిస్తున్నారన్నారు.రాష్ట్ర గవర్నమెంట్ కేంద్ర గవర్నమెంట్ అనేక అవార్డులను ఇచ్చి వారిని గుర్తించారన్నారు.హ్యూమన్ రైట్స్ కౌన్సిల్లో చేసిన సేవలను గుర్తించి. ..వరల్డ్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ నేషనల్ వైస్ ప్రెసిడెంట్ గా (యూరోపియన్ కంట్రీస్ )నియమిస్తూ లైఫ్ టైం మెంబర్షిప్ ఇచ్చారు. అశోక సమ్మాన్ అవార్డు ,భారత గౌరవ రత్న శ్రీ సన్మాన అవార్డు మరియు రాష్ట్రీయ శౌర్య సన్మానవార్డును కళాబందు డాక్టర్ అనూహ్య రెడ్డి అందుకున్నారు. అదేవిధంగా హెచ్.ఆర్. సి .యు. ఎన్ వారు 193 దేశాలకు అంబాసిడర్ గా నియమిస్తూ లైఫ్ టైం మెంబర్షిప్ ఇవ్వడం జరిగింది. వారిని పలువురు సంఘసామాజికవేత్తలు స్వచ్ఛంద సంస్థల వారు అభినందించారు ముఖ్యఅతిథిగా స్టేట్ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ మరియు మాజీ సీనియర్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సిరిసిల్ల రాజయ్య పాల్గొని కళాబందు డాక్టర్ పి. అనూహ్య రెడ్డిని ఘనంగా సన్మానించి వారు చేస్తున్న సేవలను కొనియాడారు ముందు ముందు మరిన్ని సేవలు అనేకమందికి అందించాలని వారితోపాటు తెలంగాణ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ జనరల్ సెక్రెటరీ ఓబీసీ స్టేట్ ప్రెసిడెంట్ వివిధ రకాల నాయకులు పలువురు అభినందించారు ఈ సందర్భంగా ఈ సన్మాన కార్యక్రమం కొరకొప్పు లాజరస్ అధ్యక్షతన ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో ఏం బాబురావు సీనియర్ జర్నలిస్ట్, సుందర్ జేమ్స్, సాయి , తిమోతి, మహిళా సభ్యులు సుధా, విజయలక్ష్మి , శృతి విజయ్ పాల్గొన్నారు

## కారు బుల్లెట్ ఢీ ప్రమాదంలో వ్యక్తి మృతి

### -ఆందోళన చేసిన కుటుంబ సభ్యులు.



**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
ఎర్రుపాలెం నుండి మధిర వెళ్లే రోడ్డు మార్గంలో పెగళ్ళపాడు గ్రామ సమీపంలోని ఫ్లై ఓవర్ వద్ద కారు బుల్లెట్ ఢీకొ న్న ప్రమాదంలో బుల్లెట్ పై ఉన్న వ్యక్తి మృతి చెందాడు. స్థానిక ఎస్సై రమేష్ కుమార్ తెలిపిన వివరాలు మేరకు ఎర్రుపాలెం మండల పరిధిలోని మీనవోలు గ్రామానికి చెందిన నంద్రు వెంకటేశ్వరరావు అలియాస్ జ్ఞాన ప్రకాష్(48) మధిర సెవెంత్ డే చర్చి పాస్టర్ గా పనిచేస్తున్నారని ఎర్రుపాలెం నుండి మధిర వెళుతున్న సమయంలో మధిర వైపు నుండి వస్తున్న కారు ఢీకొనడంతో బులెట్ కాలిపోగా వ్యక్తి మృతి చెందాడని తెలిపారు.

పెద్ద గోపవరం గ్రామానికి చెందిన శీలం శివ కృష్ణారె డ్డి కారు నడుపు తున్నారని ఇతను నేషనల్ హైవే గ్రీన్ ఫీల్డ్ లో సూపర్వైజర్ గా పని చేస్తున్నట్లు తెలి పారు. చని పోయిన వ్యక్తి కుటుంబ సభ్యులు రోడ్డు పైన ఆందోళన నిర్వహించగా మధిర సీఐ డి. రమేష్ పర్యవేక్షణలో ట్రాఫిక్ ఇబ్బ ంది లేకుండా చేశారు. చనిపోయిన వ్యక్తి సోద రుడు దావీదు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## నేడు 3.54 లక్షల కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు పంపిణీ

**-పదేళ్లలో ఒక్క కార్డు కూడ ఇవ్వకుండా కాలయాపన చేసిన బీఆర్ఎస్**

**-ఇందిరమ్మ ప్రభుత్వం... అభివృద్ధి,సంక్షేమం జోడెడ్ల లా నడిపిస్తుంది**

**-రాష్ట్ర రెవిన్యూ,గృహా నిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా 3.54.లక్షల కుటుంబాలకు రేషన్ కార్డుల పంపిణీ సోమవారం సీఎం చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు రాష్ట్ర రెవిన్యూ,గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.మండలంలో ఆదివారం పర్యటించారు. మండలం లోని సుర్దేపల్లి నుంచి బోదులబండ వరకు తాగునీటి పైపులైన్ నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు.కోనాయిగూడెం లో సీసీ రోడ్లు కు, మంగాపురంతండా లో బీటీ రోడ్డు నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు.ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ...గత పాలకులు పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు కూడ ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం జోడెడ్ల గా నడిపిస్తుందని అన్నారు. ఎన్నికల ముందు చెప్పిన వాటిని అమలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నారు. నాలుగు విడతలలో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని అన్నారు. ఆనాటి ప్రభుత్వం వరి వేస్తే వరి అంటే ఇందిరమ్మ ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిందన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం తొమ్మిది వేల కోట్ల రూపాయలు రైతులు ఖాతాల్లో జమ చేసింది అన్నారు. కృష్ణ పరివాహక ప్రాంతంలో మంచి వర్షాలు



పడ్డాయన్నారు. కృష్ణ జలాలు కూడా త్వరలో వస్తాయని పేర్కొన్నారు. ప్రతి ఇంటికి తాగునీరు అందేలా సీఎం ప్రకటించిన సంకల్పాన్ని అమలు చేస్తున్నామని అన్నారు. ప్రజలకి కరమైన జీవన ప్రమాణాలు కల్పించేందుకు తాగునీటి ప్రాజెక్టులను వేగంగా అమలుశిస్తుందని అన్నా రు. మండలంలో పలు కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా కలెక్టర్ అనుదీప్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు, నాయకులు శాఖమూరి రమేష్,కొడాలి గోవిందరావు, జెర్రిపోతుల అంజని,రావెళ్ల కృష్ణారావు, బోయిన వేణు,బచ్చలకూరి నాగరాజు, గూండా బ్రహ్మం,ఎడవల్లి నాగరాజు రాయపూడి నవీన్,బొడ్డు బొంద య్య,పెంటమళ్ళ పుల్లమ్మ,కొమ్మినేని పుష్పవతి,తురక పాపయ్య,పాకనాటి కన్నారెడ్డి,కడియాల నరేష్, గరిడేపల్లి రామారావు, కొమ్మినేని విజ యబాబు, కొచ్చర్ల శ్రీనివాసరావు,సూరేపల్లి రామారావు పాల్గొన్నారు.

# పాలేరు జలాశయం నుండి రెండో జోన్ కు నీటి విడుదల...

**-రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**-పాలేరు యూటీ పనులను జిల్లా కలెక్టర్ తో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించిన మంత్రివర్యులు**








**ఖమ్మం (సూర్య బ్యూరో):/పాలేరు, జూలై - 13**
పాలేరు జలాశయం నుండి రెండో జోన్ కు నీటి విడుదలకు చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. మంత్రి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి ఆదివారం రాత్రి పాలేరు యూటీ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఇర్రిగేషన్ అధికారులతో పనుల పురోగతి, నీటి విడుదలకు సాధ్యాసాధ్యాలపై చర్చించారు. ఇర్రిగేషన్ అధికారుల సూచనల మేరకు సోమవారం ఉదయం నుండి నీటి విడుదలకు చర్యలు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. మొదటగా 1200 నుండి 1300 వందల క్యూసెక్కుల మేర నీటి విడుదల చేయనున్నట్లు, క్రమ క్రమంగా నీటి విడుదల పెంపుదల చేయనున్నట్లు మంత్రి అన్నారు. పాలేరు జలాశయం లో నీటి నిల్వ, పైనుండి ఇన్ ఫ్లో ఎంతమేర అవుతుంది వివరాలను ఇర్రిగేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. యూటీ పనులు రాత్రింబవళ్లు చేపట్టి, యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఇర్రిగేషన్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు ఉన్నారు.

# రైతులకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం...

**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి**







**ఖమ్మం (సూర్య బ్యూరో)/నేలకొండపల్లి, జూలై- 13**
రైతులకు అన్ని వేళలా ఇందిరమ్మ ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.ఆదివారం మంత్రి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి నేలకొండపల్లి మండలంలోని వ్యవసాయ భూముల వద్ద పర్యటించి పల్లె ప్రజల జీవనశైలిపై పరిశీలన చేశారు.మంత్రి, మొదటగా పెసర పంట పొలాలను సందర్శించి, రైతులతో ముచ్చటించారు. పంటల పెంపకం, సాగు పరిస్థితులు, సాగునీటి సమస్యలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.వరి నాటుతో కూడిన కూలీలను పొలాల్లోనే కలిసి, వారి జీవన స్థితిగతులపై చర్చించారు. మహిళా కూలీలు ఎదుర్కొంటున్న రోజువారీ సమస్యలు, వేతనాలు, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి మంత్రి వివరంగా ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఇది కేవలం పంట స్థితిగతుల పరిశీలన మాత్రమే కాదు, పల్లె జీవన వ్యవస్థపై అవగాహన పెంచుకునే ప్రయత్నమని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, రైతు బంధు, వేతన హక్కు వంటి పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి ప్రజల నుంచి ప్రత్యక్షంగా అభిప్రాయాలు సేకరించడమే ముఖ్య లక్ష్యమని తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వం రైతు భరోసా క్రింద ఎకరానికి 12 వేలు అందిస్తుందని అన్నారు. కేవలం 9 రోజుల్లోనే 9 వేల కోట్ల రూపాయలు నేరుగా రైతు భరోసా మొత్తాన్ని రైతుల ఖాతాల్లో జమచేశామన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మండల వ్యవసాయ అధికారిణి రాధ, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు వున్నారు.



## పలు కుటుంబాలను పరామర్శించిన పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్రెడ్డి ఆదివారం పలు గ్రామాలలో పర్యటించి పలువురును పరామర్శించారు. ఆరెగూడెం,గువ్వలగూడెం గ్రామాలలో ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలను పరామర్శించి వారి చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.అనంతరం పలువురు కార్యకర్తలను కలిసి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య,నాగుబండి శ్రీనివాసరావు,కోటి సైదారెడ్డి,షేక్ హుస్సేన్. శాఖమూరి సతీష్, నంబూరి సత్యనారాయణ, కమదన ప్రవీణ్,లింగం యలమంద,దాసరి ఉదయ్,మాదాసు ఆదాం తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలలో గ్రామీణ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు ఎదగాలి

**-కాంగ్రెస్ గిరిజన జిల్లా నాయకులు రాధాకృష్ణమూర్తి**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



క్రీడలలో యువత గ్రామీణ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు ఎదగాలని కాంగ్రెస్ గిరిజన విభాగం జిల్లా నాయకులు ధీరావత్ రాధాకృష్ణమూర్తి సూచించారు.మండలం లోని మంగాపురంతండా లో మంత్రి శ్రీనివాసరెడ్డి క్రికెట్ కిట్ లను ఆదివారం క్రీడాకారులకు అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత క్రీడలకు ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు.క్రీడాకారులను వెలికి తీసేందుకు మంత్రి శ్రీనివాసరెడ్డి గ్రామాలలో క్రీడల నిర్వహణ కు పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. వారిలో దాగి ఉన్న క్రీడా స్ఫూర్తిని గుర్తించి ప్రోత్సాహిస్తున్నారని అన్నారు.యువత చెడు మార్గాల వైపు పయనించకుండా క్రీడల వైపు దూసుకెళ్లాలని సూచించారు.క్రీడాకారులు గా మంచి గుర్తింపు సాధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భూక్యా సీత్యానాయక్,గోబ్రియా, కోటేశ్వరరావు,భూక్య చిన్న తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తోనే బీసీలకు న్యాయం

**-మండల కాంగ్రెస్ నాయకులు మారగాని**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



కాంగ్రెస్ తోనే బీసీలకు న్యాయం జరుగుతుందని మండల కాంగ్రెస్ నాయకులు మారగాని అంజయ్య పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు... బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు కు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేశారు.కామారెడ్డి బీసీ డిక్లరేషన్ కు కట్టుబడి హామీ అమలు చేస్తుందని అన్నారు. మండలం, జిల్లా, రాష్ట్రం యూనిట్ల గా బీసీ రిజర్వేషన్ చేసేందుకు ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకరానున్నదని అన్నారు.బీసీలకు ఇచ్చిన మాట ను నిలబెట్టుకుంటుందని అన్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వలన బీసీలకు అన్ని అవకాశాలు వస్తాయని అన్నారు. ప్రభుత్వం నిర్ణయం ను స్వాగతిస్తూ చేపట్టనున్న సంబురాలలో నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కి భారీ మెజార్టీ అందించాలని కోరారు.

# పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమమే అజెండాగా ప్రభుత్వ పాలన...

**-రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**-జూలై 14 నాడు నిరుపేదలైన 3 లక్షల 29 వేల కుటుంబాలకు రేషన్ కార్డులు జారీ**

**-నేలకొండపల్లి మండలంలో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రివర్యులు పొంగులేటి, కార్యక్రమాల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమమే అజెండాగా ప్రభుత్వ పాలన కొనసాగిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, నేలకొండపల్లి మండలంలో ఆదివారం పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమాల్లో మంత్రి వెంట జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు.సుర్దేపల్లి నుండి బోదులబండ వరకు 2 కోట్ల 50 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, కోనాయిగూడెం ఎస్సీ కాలనీలో 21 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి, మంగాపురం తండా నుండి నాచేపల్లి బాణాపురం రోడ్డు వరకు 4 కోట్ల 50 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సుర్దేపల్లి గ్రామంలో సుర్దేపల్లి నుంచి బోదులబండ వరకు 2 కోట్ల 50 లక్షలతో నిర్మించనున్న 2 కిలోమీటర్ల బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. సుర్దేపల్లి నుంచి కృష్ణాపురం వరకు ఉన్న హై లెవెల్ వంతెనకు అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి 35 లక్షలు మంజూరు చేసుకున్నామని, గ్రామంలో ప్రతి ఇంటి ముందు సీసీ రోడ్డు నిర్మాణ పనులు ఇందిరమ్మ ప్రభుత్వం పూర్తి చేసిందని అన్నారు. కోనాయిగూడెం గ్రామంలో 21 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశామని, ఇప్పటి వరకు 36 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్లు పూర్తి చేసామని అన్నారు. కోనాయిగూడెం నుంచి ఆచార్లగూడెం రోడ్డు మరమ్మత్తు పనులకు కోటి 55 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసిందని మంత్రి తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని సమాంతరంగా కొనసాగిస్తుందని అన్నారు. గత పాలకులు అమలు చేసిన మంచి పథకాలను కొనసాగిస్తూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. పేద ప్రజలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఉగాది నుండి రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, మహిళలకు ఆర్టిసి బస్సులో ఉచిత బస్ ప్రయాణం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు.జూలై 14 నుండి నిరుపేదలకు తెల్ల రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా 3 లక్షల 29 వేల కుటుంబాలకు తెల్ల రేషన్ కార్డులు జారీ చేయనుందని అన్నారు. 22 వేల 500 కోట్లతో ప్రభుత్వం పేద ప్రజల సొంతింటి కల కోసం 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మొదటి విడతలో మంజూరు చేసిందని అన్నారు. ప్రతి సంవత్సరం ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ఉంటుందని, నిరంతర ప్రక్రియగా ఇందిరమ్మ ఇండ్ల పథకం కొనసాగుతుందని అన్నారు.సుర్దేపల్లి గ్రామంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని, ఇక్కడ మరిన్ని ఇండ్ల మంజూరుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ అందించిందని మంత్రి తెలిపారు.రైతు భరోసా పథకం క్రింద పెట్టుబడి సహాయం ఎకరానికి 10 వేల నుంచి 12 వేల రూపాయలకు పెంచి, 9 రోజులలో 9 వేల కోట్లను జమ చేశామని అన్నారు. మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నాగార్జున సాగర్ కు ముందుగానే వరద వస్తుందని, సంబంధిత ఆ యొక్క రైతులకు సాగునీరు విడుదల చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులను నాణ్యతతో సకాలంలో పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో తీసుకొని రావాలని అన్నారు. అర్హులైన పేదలందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని, మొదటి విడతలో మంజూరైన లబ్ధిదారులు త్వరగా ఇండ్లు నిర్మాణం పూర్తి చేస్తే ప్రతి సోమవారం ప్రభుత్వం మంత్రి చొరవతో చెల్లింపులు చేస్తుందని అన్నారు.





ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఇసుక ఇబ్బంది కాకుండా చర్యలు తీసుకున్నామని అన్నారు. ఇంటి నిర్మాణ సామాగ్రి ధరలు నియంత్రించేందుకు ప్రతి మండలంలో కమిటీ ఏర్పాటు చేశామని, పేదలు నిర్మించుకునేందుకు అవసరమైన పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నేలకొండపల్లి మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, నేలకొండపల్లి మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపిడివో ఎర్రయ్య, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# అమరజీవి గంగాధరరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నెల నెల ఉచిత వైద్య శిబిరం విజయవంతం

**-వైద్యులు 122 మంది రోగులకు వైద్య సేవలు**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు అమరజీవి నూతక్కి గంగాధరరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయంలో జరిగిన 31వ నెల నెలా వైద్య శిబిరం విజయవంతమైంది.ఈ వైద్య శిబిరంలో 122 మంది రోగులకు డాక్టర్లు వైద్య సేవలు అందించారు.వైద్య శిబిరంలో షుగర్,బీపీతో పాటు ఇతర సాధారణ జబ్బులకు డాక్టర్లు పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించారు.శరత్ మాక్సివిజన్ ఖమ్మం వారిచే కంటి పరీక్షలు నిర్వహించారు. బీపీ షుగర్ వ్యాధులకు నెలకు సరిపడా మందులను కేవలం 100 రూపాయలకే అందించారు.ఈ సందర్భంగా ఎన్టీఆర్ ఫౌండేషన కార్యదర్శి కెవి రామిరెడ్డి మాట్లాడుతూ... వైద్య శిబిరానికి ప్రతి నెల ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందన్నారు.సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై పోరాటాలకే పరిమితం కాకుండా సేవా కార్యక్రమాలను కూడా మరింత విస్తృతంగా చేపట్టాలనే లక్ష్యంతో ప్రతి నెల వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వైద్య సేవలు అందించిన డాక్టర్ ఎలమద్ది వినూష ఎండి, డిఎం,న్యూరాలజీ (న్యూరో ఫిజీషియన్),కొల్లి అనుదీప్ ఎంబిబిఎస్,ఎండి (జనరల్ మెడిసిన్) లతో పాటు సహకరించిన వాలంటీర్లకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.బీపీ చెక్ చేసి మాత్రలు వేసుకునే విధానంలో సేవలందించిన గ్రామీణ వైద్యులు బండారుపల్లి నాగేశ్వరరావు,బండి పుష్పలత,ప్రభుత్వాసుపత్రి ల్యాబ్ టెక్నీషియన్ ఈగ అనిల్ కుమార్,వసుంధర ఒకేషనల్ విద్యార్థులకు,ఎన్టీఆర్ ఫౌండేషన్ తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ ఫౌండేషన్ సభ్యులు మందడపు శ్రీనివాసరావు, ఎస్కే జమాల్,కట్టెకోల వెంకటేశ్వర్లు,దండా సూర్యనారాయణ,ఏలూరి కోదండ రామారావు,షేక్ అబ్దుల్,సామల మల్లికార్జున్, ధీరావత్ నాగేశ్వరరావు,కొత్త శేఖర్,వల్లంచెట్ల భాస్కరరావు, షేక్ రహీం తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ వ్యాపారి పెద్ది శ్రీనివాస్ గౌడ్ మృతి

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



ప్రముఖ వ్యాపారి, విద్యావేత్త పెద్ది శ్రీనివాస్ గౌడ్(53) గుండెపోటుతో ఆదివారం తెల్లవారుజామున ఆకస్మికంగా మృతి చెందారు. హైదరాబాదులోని దిల్ శుక్ నగర్ లో నివాసం ఉంటున్న శ్రీనివాస్ గౌడ్ తెల్లవారుజామున వాష్ రూమ్ కి వెళ్లి రాగా కుప్పకూలిపోయాడు. వెంటనే అతనిని ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. మృతుడికి భార్య రుద్ర, కుమారుడు హేమ్ చంద్, కుమార్తె యశస్విని ఉన్నారు. ఖమ్మం నగరానికి చెందిన శ్రీనివాస్ గౌడ్ ఎంబీఏ పూర్తి చేసి ఉద్యోగ అన్వేషణ లో హైదరాబాద్ కు చేరుకున్నాడు. ఆ తర్వాత కాలంలో చెన్నై బెంగళూరు తదితర ప్రాంతాలలో పలు ప్రైవేట్ రంగాలలో పనిచేశారు. వివాహం అనంతరం హైదరాబాదులో వ్యాపార రంగంలో స్థిరపడ్డారు. శ్రీనివాస్ తెలుగు భాషతో పాటు హిందీ ఇంగ్లీష్ మలయాళం తమిళ్ తదితర భాషలలో అనర్గళంగా మాట్లాడేవారు. అతని దిన చర్యలలో భాగంగా ఆదివారం తెల్లవారుజామున కాలకృత్యాలు తీర్చుకొని బయటకు వస్తుండగా ఈ దుర్ఘటన జరిగింది. వెంటనే అతని భార్య పిల్లలు ఆసుపత్రికి తరలిస్తున్నప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. శ్రీనివాస్ గౌడ్ అతని బంధు వర్గాలలోను స్నేహితులతోనూ ఎంతో ప్రేమానురాగాలు పంచుతూ అందరిలో కలివిడిగా ఉండేవాడు. ఎవరికైనా ఏ ఆపద వచ్చినా వెంటనే స్పందించి వారికి అండగా నిలిచేవాడు. అలాంటి శ్రీనివాస్ ఒక్కసారిగా గుండెపోటుతో కుప్పకూలిపోవడంతో భార్యాపిల్లలతో పాటు అతని బంధువులు మిత్రులు శోకసముద్రంలో మునిగారు. శ్రీనివాస మృతదేహాన్ని హైదరాబాద్ నుండి ఖమ్మం నర్తకి టాకీస్ సెంటర్లోని ఆయన స్వగృహానికి తరలించి ఆదివారం మధ్యాహ్నం అంత్యక్రియలు నిర్వహించారు. అతని మృతి పట్ల పలువురు సంతాపం ప్రకటించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.